మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

ఆదివారం 24 మే 2026 పేజీలు : 16

మహానాడులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- మహానాడులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- వర్చువల్ విధానంలో మహానాడు విజయవంతం చేద్దాం
- పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు
- నారా లోకేష్ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న శ్రీరామ్
- అనంతరం పార్టీ నేతలతో మహానాడు పై సమావేశం

2లో

తిరుపతి జిల్లాలోని సుమారు 450 మంది రౌడీ షీటర్లు, గంజా మరియు పోక్సో కేసులో ముద్దాయిలకు మెగా కౌన్సెలింగ్

- చట్టానికి లోబడి నడుచుకుంటే గౌరవిస్తాం, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చట్టం విలువ తెలియజేస్తాం.
- సత్ప్రవర్తన తో మెలిగితే సరి...లేదా తాట తీస్తాం...జిల్లా శ్రీ ఎల్ సుబ్బారాయుడు.,
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి లో నేరాలకు, నేరస్థులకు చోటు లేదు.
- ఆధ్యాత్మిక నగరంలో నేర రహిత, గంజాయి రహిత జిల్లా ఏర్పాటు ప్రధాన లక్ష్యం.
- చట్టాన్ని చేతిలోకి తీసుకొని పదే పదే నేరాలలో పాల్గొన్న- 13 మంది ప్రైాణ యాక్ట్ నమోదు.
- గంజాయి కేసులలో పదే పదే ఉన్న వాళ్ల పైన 17 మంది పైన్రూఋచీణ్రూా క్రింద నమోదు.
- నేరస్తులకు చివరి హెచ్చరిక -- మారకుంటే జిల్లా బహిష్కరణ కి కూడా వెనుకాడే ప్రసక్తే లేదు.
- రౌడీయిజం, గంజాయి, మహిళలపై నేరాలకు తిరుపతి జిల్లాలో నో టాలరెన్స్
- పవిత్ర తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసే వారిపై ఉక్కుపాదం.
- "మారితే ఆదరిస్తాం... మళ్లీ నేరం చేస్తే చట్టం ఎలా వుంటుందో చూపిస్తాం" -- జిల్లా ఎస్పీ.
- గంజాయి వినియోగదారులు, సరఫరాదారులపై ప్రత్యేక నిఘా ఆధునిక టెస్టింగ్ వ్యవస్థ.
- తిరుపతిని శాంతియుత, సురక్షిత జిల్లాగా మార్చడమే పోలీసుల లక్ష్యం.
- మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో రాజీ లేదన్న జిల్లా పోలీస్ శాఖ.
- ప్రజల భరోసానే పోలీసుల బలం -- నేరస్థుల్లో భయం సృష్టించే కఠిన చర్యలు.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు, గంజాయి కేసుల్లో నిందితులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, పోక్సో కేసుల ముద్దాయిలకు ప్రత్యేక మెగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరస్థుల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 450 మంది హాజరయ్యారు. వీరిలో రౌడీ షీటర్లు, గంజాయి

మిగతా 3లో

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కావలి నియోజకవర్గ మత్స్యకారులకు రూ.48.33 లక్షల విలువైన బోట్లు,వలలు, ఇంజిన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- మత్స్యకారుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ- ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 23:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కలిసి మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' (ూవీమీ్) పథకం ద్వారా కావలి నియోజకవర్గ మత్స్యకారులకు శనివారం భారీ స్థాయిలో సబ్సిడీపై మత్స్య పరికరాలను పంపిణీ చేశారు.కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి 35 మంది లబ్ధిదారులకు బోటులు, వలలు, ఇంజిన్లను అందజేశారు. కావలి రూరల్ మండల పరిధిలోని తుమ్మలపెంట,అన్నగారిపాలెం, చెన్నాయిపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులకు మొత్తం రూ.48,33,400 విలువైన పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ..మత్స్యకారుల అభివృద్ధి మరియు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.మత్స్యకారులు ఆర్థికంగా

మిగతా 3లో

చెన్నూరులో 25 నుంచి జూన్12 వరకు బడి పండుగ

5లో

రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23

చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు పలికారు.జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి తదితర అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

మరణ ధ్రువీకరణ పత్రంలో తేదీ,నెల తప్పుగా నమోదు

- 18 నెలలు గా పరిష్కారం చేయని మండల ఎంపీడీఓ
- మృతుని భార్య కూతురు కొడుకు కన్నీటి ఆవేదన



2లో

సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్ళు సీజ్

తోటపల్లి గూడూరు మే (మనసులో మాట)
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కృష్ణపట్నం సిఐ రఘుబాబు, ఎస్.ఐ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలం ఎస్సీ కాలనీలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లోని అనుమానాస్పద ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్సు లేని వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు. మండల పరిధిలో గంజాయి వినియోగం, రౌడీయిజం పెరుగుతున్నట్లు సమాచారం రావడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ వీరేంద్రబాబు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ వీరేంద్రబాబు, మాట్లాడుతూ..సరైన ధ్రువపత్రాలు లేని సుమారు 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహనాల యజమానులు పూర్తి ఆధారాలు సమర్పించిన తర్వాత మాత్రమే వాటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాలకు అడ్డుకట్ట వేయడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని ఎస్.ఐ వీరేంద్రబాబు వెల్లడించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎటువంటి అనుమానాస్పద చర్యలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమం లో టీపీ గూడూరు పోలీసు పాల్గొన్నారు.

కొలి తోట అమ్మవారి 20వ వార్షికోత్సవ గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

వెంకటగిరి / (డక్కిలి)మే– 23 (మనసులో మాట):
తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, ఆముదూరు గ్రామంలో ని కోలితోట క్షేత్రంలో వెలిసియున్న శ్రీ విష్ణుమూర్తి సమేత శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మీ అమ్మవారి దేవస్థానం 20వ వార్షికోత్సవ మహోత్సవాల ఆహ్వాన పత్రికను మరియు గోడపత్రికను (పోస్టర్) వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ శనివారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలోఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలిసి వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జూన్ 12, 2026 (శుక్రవారం) నాడు ఈ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణాధికారి ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి మరియు భక్త బృందం తెలిపారు. ఈ ఆవిష్కరణకార్యక్రమంలో గొల్లగుంట మురళీకృష్ణ, మురళి తదితరులు ఉన్నారు.

మరణ ధ్రువీకరణ పత్రంలో తేదీ,నెల తప్పుగా నమోదు.



బాలాయపల్లి(మనసులో మాట) :–
తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం బైరవరం పంచాయి తీ మల్లెమాల గ్రామానికి చెందిన కందాటి రంగయ్య తండ్రి లేట్ కందయ్య అను రైతు తన వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా 20/11/2024 రోజు పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు . మండల పోలీస్ ఎఫ్ఐఆర్,(పోస్టుమార్టం రిపోర్ట్) శవ పంచనామ నివేదిక మృతుని భార్య కందాటి రత్నమ్మకు అందజేసిశారు. మృతు డు రంగయ్య మరణ ధ్రువీకరణ పత్రం ఆలస్యంగా ఇవ్వడం జరిగింది.ఇక నెల,తేదీ తప్పుగా నమోదు చేసి కందాటి రత్నమ్మకు అందజేశారు. వెంకటగిరిలోని బ్యాంకు లో రంగయ్య పేరుమీద ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్జెవై) పథకము నమోదు చేసి ఉండగా మృతుని సంబంధించిన పత్రాలలో తేడాలు ఉండాయని బ్యాంకు మేనేజర్ మరణ ధ్రువీకరణ పత్రం,పోలీసు వారు ఇచ్చిన ఎఫ్ఐఆర్ ఇక శవ పంచనామ నివేదిక లోని తేదీ నెల తప్పుగా ఉన్నాయని తెలపారని ఆవేధన వ్యక్తంచేశారు.
రెండేళ్లుగా మృతుని కుటుంబ సభ్యులు మండల కార్యాలయం చుట్టూ తిరుగిన, జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లోనూ ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదు ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన మృతుని కుటుంబం ఆర్థికంగా ప్రభుత్వం ద్వారా వచ్చు ప్రయోజనాలు రాకపోగా అప్పులు అనారోగ్యంతో బాధపడుతున్నారు తెలిపారు.న్యాయం చేయాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకట సుధాకర్ రాజు కోరారు.

పోటో:–పంచానామ రిపోర్ట్

మహానాడులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

ధర్మవరం మే 23 (మనసులో మాట) తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. మహానాడు ఏర్పాట్లపై జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ధర్మవరం టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ టెలీ కాన్ఫరెన్స్ లో చెప్పిన అంశాలను శ్రీరామ్ శ్రేణులకు వివరించారు. పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈసారి హైబ్రిడ్ పద్ధతుల్లో మహానాడును నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్టు తెలిపారు. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో కొంత మందితో మహానాడును నిర్వహించనున్నట్లు చెప్పారు.
ఈ నెల 27, 28వ తేదీల్లో జరగనున్న మహానాడులో సుమారు 20 తీర్మానాలను ప్రవేశపెట్టబోతున్నారని.. మహానాడు–2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించిందన్నారు. ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకునే మహానాడులో ధర్మవరం పరిధిలోని అన్ని క్లస్టర్లలో విజయవంతం చేయలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 12 క్లస్టర్లు ఉన్నాయని..ఎక్కడికక్కడ ఆయా క్లస్టర్ల పరిధిలో మహానాడుకి ఏర్పాట్లు చేయాలన్నారు. కేఎస్–ఎస్, బూత్, గ్రామ స్థాయి, అనుబంధ కమిటీల సభ్యులందరినీ మహానాడుకు ప్రత్యేకంగా ఆహ్వానించి, వారందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ఈ రెండు రోజుల్లో పార్టీ సీనియర్ నాయకులకు సన్మానం చేయనున్నట్టు తెలిపారు. మొదటి సారి వర్చువల్ విధానంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

ఎండల తీవ్రతపై ఏపీ సర్కార్ అప్రమత్తం

కడప, మే 23 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర ఎండలు, వడగాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎండల తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులను బట్టి ప్రత్యేక సెలవులు ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.రాష్ట్రంలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల పరిస్థితులపై సీఎం అత్యవసర సమీక్ష నిర్వహించారు. ప్రజారోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా స్థాయిలో అప్రమత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.తీవ్రస్థాయి ఎల్‌నినో ప్రభావంతో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగిందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా రద్దీ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, ప్రధాన కూడళ్లలో చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. అవగాహన కల్పించేందుకు కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారం అందించాలని సూచించారు. వృద్ధులు, వారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తడ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న సీఐ మురళీకృష్ణ

సూళ్లూరుపేట (మనస్సులో మాట) మే 23 తిరుపతిజిల్లా తడ మండలం పరిధిలోని జాతీయ రహదారిపై స్పృహతప్పి పడిపోయిన ఒక గుర్తుతెలియని వ్యక్తి సూళ్ళూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మే 21వ తేదీ మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో తడ మండలం, అపాచీ క్రాస్ సమీపంలో గల చీన-16 రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పై గోరింటాకు చెట్ల పొదల్లో సుమారు 50 నుండి 55 సంవత్సరాల వయస్సు గల ఒక మగ వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోయి ఉన్నాడు. ఆ దారిలో వెళ్తున్న బాటసారులు మరియు స్థానికులు దీనిని గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం సూళ్ళూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ సదరు వ్యక్తి పరిస్థితి విషమించడంతో మే 22వ తేదీ ఉదయం మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో అతని పేరు, ఊరు మరియు ఇతర వివరాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై కొండూరు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు తడ సబ్ ఇన్‌స్పెక్టర్ కొండప్పనాయుడు కేసు నమోదు చేయగా, తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (జ×) ఎం. మురళీకృష్ణ రంగంలోకి దిగి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రిలో భద్రపరిచామని, మృతుడి ఆనవాళ్లు లేదా వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే సూళ్ళూరుపేట సీఐ కార్యాలయంలో గానీ, తడ పోలీస్ స్టేషన్‌లో గానీ సంప్రదించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

36 లక్షల వ్యయంతో మురికి కాలువ పూడికతీత పనులు

శ్రీకాళహస్తి మే 23 (మనసులో మాట) : శ్రీకాళహస్తి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కాలువ పూడికతీత పనులు వేగంగా కొన సాగుతున్నాయి. ప్రజలకు వర్షాకా లంలో నీటి నిల్వలు, మురుగునీటి సమ స్యలు తలెత్తకుండా ముం దస్తు చర్యల్లో భాగంగా మున్సిపల్ అధికారులు ఈ పనులను చేపట్టారు. మార్కెట్ ప్రాంతం నుండి పెళ్లి మండపం వరకు, అలాగే పెద్ద మసీదు వీధిలోని రోటరీ క్లబ్ నుండి పాత బస్టాండ్ వరకు కాలువల శుభ్రపరిచే పనులు నిర్వహిస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.అదే విధంగా భవిష్యత్తులో కాలువలను శుభ్రం చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ పనుల కోసం సుమారు రూ.36 లక్షలు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత పట్టణంలో మురుగునీటి సమస్యలు తగ్గుముఖం పడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెంచిన డీజిల్,పెట్రోల్, ధరలు తగ్గించాలి నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం)డిమాండ్

తోటపల్లి గూడూరు మే 23(మనసులో మాట)
కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్, ధరలు తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద ఆటో కార్మికులు నిరసన ప్ల కార్డ్స్ చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సురేష్ మారుబోయిన రాజా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 5 రాష్ట్రాలలో ఎన్నికలు అయిన వెంటనే డీజిల్,పెట్రోల్ ధరలు పెంచారని ఇప్పటికే అనేకసార్లు ధరలు పెరగడం, వాహనాలకు ఫిట్నెస్ చార్జీలు, స్పేర్ పార్ట్స్ పై జిఎస్టి విధించడం అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు పెంచడం దీనికి తోడు బాడుగలు లేక ప్రతి నెల ఫైనాన్స్ డ్యూ కట్ట లేక మొత్తం రావాణా రంగం సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా లీటర్ డీజిల్ పై 3. రూపాయల14 పైసలు పెంచడం వలన రవాణా రంగం లో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినడంతో పాటు ప్రజల పైన మరింత భారం పడి అన్ని రకాల నిత్యవసర సరుకులు పప్పులు, ఉప్పులు,వంటనూనె లు మరియు అన్ని రకాల వస్తువులు పై రవాణా చార్జీలు పెరగడం వలన ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయని అన్నారు,

పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని ఆటో కొనుగోళ్లకు సబ్సిడీతో బ్యాంక్ ల ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, అన్ని రకాల ఫీజులు ఎనాల్టీలు ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బాబురావు పెంచలయ్య రవీంద్ర సురేష్ జహీర్,ముని, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ప్రజలు భాగస్వాములు కావాలి:- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 23 తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం ఉదయం నారాయణపురం వద్ద ఉన్న చేపల మార్కెట్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలు, కార్పోరేషన్స్ లో జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నాలుగు వారాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో అంశంతో నగరాన్ని శుభ్రపరచడమే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్వచ్ఛసర్వేక్షణ్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి మూడవ శనివారం పరిశుభ్ర నగరాలు, పంచాయితీల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ దేవికు మారి, డి.ఈ. లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జలధార - జలహారతి పనులను తనిఖీ చేసిన డ్వామా పీడీ

పల్లం మే 23 (మనసులో మాట) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న "జలధార - జలహారతి" పనులను డ్వామా పథక సంచాలకులు ఎం.సి. మద్ది లేటి శనివారం పరిశీలిం చారు. ఏర్పేడు మండలంలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో రూ.35,56,848 వ్యయంతో 25 పంట కాలువలు, వరవ కాలువల పనులకు అనుమతులు మంజూ రైనట్లు తెలిపారు. ఇప్పటివరకు 23 పనులను ప్రారంభించి రూ.12,98,708 ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా పల్లం గ్రామ పంచాయతీలో జరుగు తున్న జలధార - జల హారతి పనులను పీడీ స్వయంగా తనిఖీ చేసి, పనులను మరింత వేగవంతం చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలను కనే విషయంలో హక్కు ఆమెదే నిర్ణయం

పిల్లలకనమని బలవంతపు నిర్ణయాన్ని వ్యతిరేకిద్దాం....

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 23 అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) శ్రామిక మహిళా సమన్వయ కమిటీ(సిఐటియు) సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు గారు జనగణన సంబంధించి మాట్లాడుతూ మహిళలు ముగ్గురు మూడవ బిడ్డని కంటే 30,000 నాలుగవ బిడ్డను కంటే 40000 ఇస్తామని మాట్లాడడాన్ని నిరసిస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం వక్తలు మాట్లాడడం జరిగింది... ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. సాయి లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బిజెపి తో కలిసి ఉండటంతో మనువాద భావజాలం నీకు పుచ్చుకుందని ఈ కారణంగానే మహిళల హక్కును కాలరాసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడాలని మహిళలు పిల్లల్ని కని పెంచే యంత్రాలుగా చూడడం సరైనది కాదని పుట్టిన పిల్లలకూ సరైన విద్య వైద్యం ఉపాధి కల్పించకుండా వారికి అవసరమైన జీవన ప్రమాణాలు అందించకుండా ముగ్గురిని కలండి అని మాట్లాడడం సరైనది కాదని తెలియజేశారు. ఆర్పీఐ దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ అంజయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని కాలరాసే విధంగా మాట్లాడడం సరైనది కాదని ఎంతమంది పిల్లల్ని కనాలి మన ఇటువంటి విషయం పూర్తిగా నిర్ణయమే తప్ప ప్రభుత్వ ప్రమీయం ఉండరాదని సూచించారు. వైఎస్ఆర్ సిపి మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముసలివారైపోయింది పిల్లలతో ఆడుకోవాలని ఉద్దేశంతో ఆయన చిన్న పిల్లవాడే పోయి ఏది పడితే అది మాట్లాడుతున్నారని అనగానే మహిళలు అధిక సంతానాన్ని కనండి అని మాట్లాడుతున్నారని ముందుగా తన కొడుకుని ఇంకో ఇద్దరిని కనమని ఆ తర్వాత ప్రజలు చెప్పే బాగుంటుందని సూచించారు.

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ఎస్ఎఫ్ నాయకురాలు నందిని, ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్ గా పనిచేసిన మంగరాణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిస్థితి వారి విద్యా ఉపాధి సమానత్వం వంటి అంశాలను ఆలోచించకుండా మీ రాజకీయాల లబ్ధి కోసం, సీట్ల పెంపు కోసం అధిక సంతానాన్ని కనమనడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం నరేంద్ర ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నగేష్ ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు సుజాతమ్మ జయంతి మాట్లాడారు.... ఈ కార్యక్రమంలో గుర్రమ్మ షకీలా భారతి తదితరులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి అధ్యక్షత వహించారు.

స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి అవసరం

ఏర్పేడు మే 23 (మనసులో మాట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్లు అమర్నాథ్, మధుసూదన్ హనుమంతరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన స్వర్ణ గ్రామ సచివాలయ వ్యవస్థలో భాగంగా మండల స్థాయిలో నియమితులైన డిప్యూటీ ఎంపీడీవో హా+హూఔ అధికారులకు శ్రీకాళహస్తి విస్తరణ శిక్షణ కేంద్రంలో నెల రోజులపాటు ఫౌండేషన్ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 28 జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు ఏర్పేడు మండలం డిప్యూటీ ఎంపీడీవో రమణ ఆధ్వర్యంలో కందాడు స్వర్ణ గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కందాడు పంచాయతీ అభివృద్ధి అధికారి జనార్దన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులను కందాడు స్వర్ణ గ్రామ సచివాలయంలో ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. సచివాలయం లో పనిచేస్తున్న సిబ్బందిని పరిచయం చేసి, అధికారులను నాలుగు గ్రూపులుగా విభజించి సచివాలయ వ్యవస్థ విధివిధానాలు, సంక్షేమ పథకాల అమలు, ఇంటింటా సర్వేలు, నైపుణ్యాభివృద్ధి సర్వేలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, ఫంక్షనల్ రిజల్ట్స్, "మనమిత్ర" సేవలు, ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల దాకా చేర్చే విధానాలపై కూడా అధికారులు చర్చించారు. కందాడు స్వర్ణ గ్రామ సచివాలయంలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధికారులు పరిశీలించి అభినందించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్-2047లోని ఆరు ముఖ్య స్తంభాలు, ప్రతి కుటుంబానికి సేవల అందజేత, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. స్వర్ణ గ్రామ సచివాలయ వ్యవస్థ రాష్ట్రాభివృద్ధికి కీలకంగా దోహద పడుతుందని వివరించారు. కందాడు గ్రామంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను చాచురేషన్ స్థాయికి తీసుకెళ్లిన సచివాలయ సిబ్బందిని అధికారులు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనకు అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందాడు స్వర్ణ గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ విద్యారమ, ఏర్పేడు మండల అభివృద్ధి అధికారి, కందాడు స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

వెంకటాచలం (మనసులో మాట) మే 22:
ఈ సంవత్సరం పదో తరగతిలో 480 మార్కులు పైగా సాధించినప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న యాదవ విద్యార్థినీ విద్యార్థులకు నెల్లూరు కొండాయపాలెం గేటు, గొలగమూడి రోడ్, సాయిబాబ గుడి వద్ద గల యాదవ భవన్ నందు ఈ నెల 31 ఆదివారం నాడు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర యాదవ ప్రముఖులు అందరూ పాల్గొంటారు . కావున అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు దిగువ ఫోన్ నెంబర్ల కు 6300728589, 9490662651 ఈనెల 30వ తేదీలోగా ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా (వై ఈ పి ఏ)జిల్లా ప్రధాన కార్యదర్శి మేక మహేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బూచి మధుసూదన్ రావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కావలి లోని ఒక కళ్యాణ మండపం లో జరిగిన ఎవజుఖు కావలి కార్యవర్గ సమావేశం లో వారు మాట్లాడుతూ కావలి డివిజన్, మరియు కందుకూరు ప్రాంతానికి చెందిన యాదవ విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

తాగునీటి కోసం బీడీ కాలనీ ప్రజల తిప్పలు వారం రోజులుగా నీరు లేక అవస్థలు

తొట్టంబేడు మే 23 (మనసులో మాట) :
తొట్టంబేడు మండలం బీడీ కాలనీలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. గత వారం రోజులుగా కాలనీలో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపో వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నివసిస్తున్న కుటుంబాలు ప్రతి రోజు నీటి కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తాగడానికి, వంట చేసేందుకు కూడా నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్యపై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే "కార్యాలయానికి వెళ్లి అడగండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఎండాకాలంలో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి బీడీ కాలనీలో నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని కడపలో మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 23
కడప జిల్లాలో రెండురోజుల పర్యటన సందర్భంగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారిని శుక్రవారం రోజు కడపలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సుగవాసి ప్రసాద్ బాబు యువనేత నారా లోకేష్ బాబు గారికి వివరించారు.
పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలపై నారా లోకేష్ బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఆప్యాయంగా పలకరించి, పార్టీ మరింత బలపడేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి , ఎమ్మెల్యే మాధవిరెడ్డి , ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి , జిల్లా అధ్యక్షులు బుపేష్ రెడ్డి , టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం మే 23 (మనసులో మాట) విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫజీల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చిలక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం చక్కటి విద్యకు క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందని తెలిపారు. కావున పాఠశాల యాజమాన్యం చక్కటి చదువుతోపాటు మంచి విలువలు ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని వారు తెలిపారు. అనంతరం పాఠశాల యాజ మాన్యం చిలక్కం మధుసూదన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో 25 నుంచి జూన్12 వరకు బడి పండుగ

విజయవంతం చేసేందుకు అందరి సహకారం అవసరం

ఎంఈఓ లు. గంగిరెడ్డి. సునీత

చెన్నూరు, మనసులో మాట, మే 23,
ఈనెల 25 నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రతి పాఠశాలలో బడి పండుగ విజయవంతం చేసేందుకు అందరి సహకారం అవసరమని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి. సునీత కోరారు. ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. బడి పండుగ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఐసిడిఎస్ అధికారులు డి ఆర్ డి ఏ అధికారులు ఎం ఈ పీఎం ఏ అధికారులు మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కమిటీలు గ్రామ సర్పంచులు భాగస్వాములుగా చేర్చారు. ఇందులో ఎస్ హెచ్ జి గ్రూపులు . అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. అంగన్వాడి స్థాయి నుంచి ఉన్నత పాఠశాల వరకు బడి ఈడు పిల్లలపై దృష్టి పెట్టేందుకు వీరందరి సహకారం అవసరం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఉచిత విద్య కి ట్లు యూనిఫారం మౌలిక సదుపాయాలపై వివరించి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు బడి పండుగ ముఖ్య ఉద్దేశం ఇందులో భాగంగా చెన్నూరు మండలంలో ఈనెల 25 నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రతి పాఠశాలలోనూ బడి పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 25న చెన్నూరు మండలం దవళతాపురం మెయిన్ ప్రాథమిక పాఠశాల. దవళతాపురం ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల. 26న చెన్నూరు ఐదో వార్డ్ ప్రాథమిక పాఠశాల. 26న చెన్నూరు ఉర్దూ మెయిన్ ప్రాథమిక పాఠశాల. 26న చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల. 27న చెన్నూరు పాత గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల. 27న చెన్నూరు వనం వీధి ప్రాథమిక పాఠశాల. 27న చెన్నూరు అరుంధతి నగర్ ప్రాథమిక పాఠశాల. 27న చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాల లో బడి పండుగ నిర్వహిస్తారు. 29న రామనపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల. 29న రామనపల్లె ఎస్ డబ్ల్యూ ప్రాథమిక పాఠశల. 29న రామణ పల్లె ఉర్దూ ప్రాథమిక పాఠశాల. 29న రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. 30న చిన్న మాసపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల. 30న మెయిన్ ప్రాథమిక పాఠశాల. 30న చిన్న మాసపల్లి ఎస్ డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల 30న చిన్న మాసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబడి పండుగ నిర్వహిస్తారు. జూన్ 1న కొండపేట ప్రాథమిక పాఠశాల. 1 కొండపేట ఉర్దూ పాఠశాల. 1న కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. 2న నజీర్ బేగుపల్లి ప్రాథమిక పాఠశాల. 2న నజీర్ బేగుపల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాల. 2న గుర్రంపాడు ప్రాథమిక పాఠశాల. 3న జి ఓబులంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల. 4న ముండ్లపల్లె ప్రాథమిక పాఠశాల4న ముళ్లపల్లె ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో బడి పండుగ నిర్వహిస్తారు. 5న శివాల పల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల. 5న శివాలపల్లి హెచ్ డబ్ల్యు పాఠశాల. 5న ఉప్పరపల్లి ప్రాథమికోన్నత పాఠశాల. 6న ఎస్టీ రామాపురం(కనుపర్తి) ప్రాథమిక ప్రాథమిక పాఠశాల6న కైలాసగిరి ఎస్టీ రామాపురం ప్రాథమిక పాఠశాల. 8న ఒక్కరాయిపల్లి ప్రాథమిక పాఠశాల. 9న చెన్నూరు బెస్త కాలనీ ప్రాథమిక పాఠశాల. 9న కొత్త గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల. 10న మోడల(రామనపల్లి) ప్రాథమిక పాఠశాల. 10న శేషయ్య గారి పల్లి ప్రాథమిక పాఠశాల 11 న చెన్నూరు తూర్పు వార్డు ప్రాథమిక పాఠశాల. 11న చెన్నూరు కె.ఓఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల. 12న చెన్నూరు రెండవ వార్డ్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల. 12న చెన్నూరు ఏడవ వార్డు ఉర్దూ పాఠశాల. 12న కనుపర్తి ప్రాథమిక పాఠశాలలో బడి పండుగ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులకు స్థానిక అధికారులకు వివరించారు.

రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలి - జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 23
మామిడి పంట పరిస్థితులపై ఉద్యాన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుత మామిడి పరిస్థితులు, తోతాపురి మామిడి మార్కెట్ ధరలు అలాగే బెనిషా, ఖాదర్ వంటి టేబుల్ రకాల ధరలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ఎలాంటి తొందరపాటు పడకుండా పూర్తిగా పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలని సూచించారు. మే 25వ తేదీ తర్వాత జిల్లాలోని అన్ని గుజ్జు పరిశ్రమలు (ప్రాసెసింగ్ యూనిట్స్) ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే మామిడి కాయలను దఫాల వారీగా కోయాలని, తద్వారా మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు తప్పనిసరిగా ప్రాసెసింగ్ యూనిట్లను నిరంతరం సందర్శిస్తూ రైతులకు సరైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు. రైతులకు దఫాల వారీగా (ఖ్ఘస్త్ర వతీవన ఝుతీజవర్అఅస్త్ర) మామిడికా యల కోతపై అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. ఒకేసారి కోతలు చేపట్టకుండా, పక్వానికి వచ్చిన కాయలను దశలవారీగా కోయడం ద్వారా మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉండటమే కాకుండా రైతులు మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు

మదనపల్లిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దుదాం

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి, మనసులో మాట మే 23:
మదనపల్లి పట్టణాన్ని శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మదనపల్లి పట్టణంలోని అనిబిసెంట్ కూడలి నుంచి బెంగళూరు రోడ్డు బస్ స్టాండ్ వరకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి కలెక్టర్, జేసి స్వయంగా చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే నాలుగు వారాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు చెప్పారు. విజిబుల్ క్లీన్లీనెస్ లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, మున్సిపల్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, ప్రజలందరి భాగస్వామ్యంతో పరిశుభ్రమైన పట్టణంగా మదనపల్లిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.
సోర్స్ సెగ్రిగేషన్, రేడియల్ స్వీప్స్ క్లీనింగ్, చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ఉదయం చేసే పని కాదని, శాశ్వతంగా పరిశుభ్రతను కొనసాగించే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, రోజువారీ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించే షాపులు, హోటళ్లు, గృహ యజమానులకు ముందుగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తామని తెలిపారు. అయినప్పటికీ మార్పు రాకపోతే గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడం, అవసరమైతే షాపులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.
సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలులో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్, ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. ప్రజలందరూ సహకరిస్తే మదనపల్లిని ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దగలమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ను డ్రైవ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి వారంలో ప్రజలకు అవగాహన కల్పించడం, పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం, నిబంధనలు ఉల్లంఘించే షాపులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. మదనపల్లి పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ శాఖ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్ర విమర్శలు

చెంగాలమ్మ ఆలయంలో ప్రమాణానికి సిద్ధమా

నేను పారదర్శక ప్రజాప్రతినిధిని... నీ ఆస్తులపై కూడా విచారణకు సిద్ధమా

సూళ్లూరుపేట (మనసులో మాట)మే 23
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరుకుంది. నెలవల సుబ్రహ్మణ్యంపై కిలివేటి సంజీవయ్య తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.
తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అవినీతి లేకుండా పారదర్శకంగా ప్రజాసేవ చేశానని సంజీవయ్య స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎప్పుడూ నిజాయితీతో పనిచేశానని, అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించలేదని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవలను ఉద్దేశించి సంజీవయ్య ఘాటు సవాల్ విసిరారు. "నా ఆస్తులపై పెద్దల కమిటీ వేసి విచారణ జరిపించండి... నేను ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాను. నేను సంపాదించిన ప్రతి రూపాయికి లెక్క చెప్పగలను. అదే విధంగా నువ్వు కూడా నీ సంపాదనలపై ప్రజల ముందు సమాధానం చెప్పడానికి సిద్ధమా?" అంటూ ప్రశ్నించారు.
అంతేకాకుండా చెంగాలమ్మ ఆలయం వద్ద అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేసే ధైర్యం నెలవలకు ఉందా అని సంజీవయ్య నిలదీశారు. "నిజాయితీగా రాజకీయాలు చేస్తున్నామంటే ప్రజల ముందు నిలబడే ధైర్యం ఉండాలి. ఆరోపణలు చేయడం సులభం... కానీ నిజం నిరూపించడానికి సిద్ధంగా ఉండాలి" అంటూ వ్యాఖ్యానించారు.
ప్రజా జీవితంలో ఉన్న నాయకులు పారదర్శకత పాటించాలని, రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు బదులుగా అభివృద్ధి, ప్రజాసమస్యలపై చర్చ జరగాలని ఆయన అన్నారు. తాను ఎప్పుడూ ప్రజల కోసం పని చేశానని, రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. కిలివేటి సంజీవయ్య చేసిన ఈ వ్యాఖ్యలు సూళ్లూరుపేట రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా చెంగాలమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేయాలన్న సవాల్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

పాండిచ్చేరి సీఎంను ఆహ్వానించిన- డాక్టర్ మురుగన్

పలమనేరు మే 23(మనసులో మాట) పాండిచ్చేరి సీఎం రంగస్వామిని పలమనేరు పట్టణ సమీపంలోని గంటవూరు బీసీ కాలనీ నందు శ్రీ తిరుపతి గంగమ్మ గుడి దేవస్థానం చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ శనివారం పాండిచ్చేరి సీఎం రంగస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి సేలవ కప్పి గంగమ్మ జాతరకు రావాలని డాక్టర్ మురుగన్ ఆహ్వాన పత్రికను అందించారు.

గర్భిణీ కాలంలో ప్రమాద సంకేతాల్ని గుర్తించండి

డాక్టర్: సురేఖ, డిఐఓ

పీలేరు మనసులో మాట మే 23
తల్లి బిడ్డ సంక్షేమం దృశ్య, గర్భధారణ మరియు ప్రసవానంతర కాలములో ప్రమాద సంకేతాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని డిఐఓ డా: సురేఖ సిబ్బందికి సూచనలిచ్చారు. పీలేరు పట్టణ బండ్లవంకలో నిర్వహిస్తున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సురేఖ అకస్మికంగా తనిఖీ చేశారు. గర్భధారణ కాలంలో క్రమం తప్పకుండా రక్తపోటు తనిఖీల్లో ప్రీఎక్లాప్సియా సంకేతాల్ని గుర్తించవచ్చునని,లేనిచో మూర్ఛలకు దారితీసి చివరికి తల్లిబిడ్డ ఇద్దరికి ప్రాణంతకం కావచ్చునని డా:సురేఖ తెలిపారు. తలనొప్పి, తల తిరగడం,చూపులోమార్పు, శరీరవాపు, శ్వాస తీసుకోవడంలో కష్టం, లాంటి ఆందోళన కరమైన లక్షణాలు కనిపించిన తక్షణం వైద్య నిపుణులకు తెలియజేసేలా తల్లుల్లో అవగాహన కలిగి ఉండాలని,పి.హెచ్.సి తలుపుల వైద్యాధికారులు డా:చంద్రశేఖర్ నాయక్ డిఐఓ గారి కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పిహెచ్ఎన్ కుసుమ, ఏయన్ఎం భార్గవి, లక్ష్మి, సిహెచ్ఓ చంద్రకళ, ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు పాలిచ్చు తల్లులు పాల్గొన్నారు.

అటవీ,రెవిన్యూ శాఖ అధికారులకు ఢీష్యం... ఢీష్యం

బాలాయపల్లి :-
రెవిన్యూ శాఖ, అటవిశాఖ మాది భూమి... కాదు మాది భూమి అంటు ఇరు శఖల మధ్య మాటల వర్షం కోన సాగిన సంఘటన తిరుపతి జిల్లా మన్నూరు గ్రామంలో చోటు చోసుకుంది.మన్నూరు గ్రామ సర్వే నంబర్ 6 లో ఏపీ ఐ ఐ సి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్క్ పనులను అటవి శాఖ అధికారులు శనివారం అడ్డుకున్నారు.దింతో అటవిశాఖ అధికారులు కథనం మేరకు రెవెన్యూ అధికారులు 15 ఎకరాలు భూమిని కేటాయించారని సమాచారం అందు కున్న వెంటనే ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసేందుకు శనివారం ఉదయం శిలాఫలకాలు తీసుకువచ్చి జెసిబితో పనులు చేస్తుండగా అటవీ శాఖ అధికారులు ఎఫ్ఆర్ఓ, డి ఆర్ ఓ ల ఆదేశాల మేరకు బీట్ అధికారి భవాని అడ్డుకున్నారు. రెవెన్యూ రికార్డుల లో మేత పోరంబోకుగా నమోదై ఉందని రెవెన్యూ అధికారులు వారించగా అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో రికార్డులను పరిశీలించి అటవీ భూమిగా గుర్తించి పనులను నిలిపివేశారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అవార్డులు అందుకున్న సేవారత్న డాక్టర్ ఆర్. మురుగన్

పలమనేరు మే 23(మనసులో మాట) సామాజిక సేవాభక్తి, ఆధ్యాత్మిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న గంటావూరు గంగమ్మ గుడి చైర్మన్ సేవారత్న డాక్టర్ ఆర్. మురుగన్ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాలను అందుకున్నారు. అమెరికన్ విస్డం పీస్ అకాడమీ వారి నుంచి "బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్" గుర్తింపును పొందిన ఆయనకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ అకాడమీ తరపున "ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ అవార్డులు" ప్రదానం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక సేవలు ప్రజాహిత కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా పలువురు భక్తులు, అభిమానులు, స్నేహితులు, స్థానిక ప్రముఖులు డాక్టర్ మురుగన్ గారిని అభినందించారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్"తో మారిన బెంగళూరు రోడ్ పరిసరాలు

చెత్త కుప్పల నుంచి పరిశుభ్రత వైపు... మదనపల్లిలో ఆదర్శవంతమైన మార్పు

మదనపల్లి, మనసులో మాట మే 23: మదనపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం అనిబిసెంట్ కూడలి నుంచి బెంగళూరు రోడ్డు బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి కలెక్టర్, జేసీ స్వయంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందు చెత్తతో, మురికితో ఉన్న ప్రాంతం ప్రస్తుతం పూర్తిగా మారిపోయి పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తూ మార్పును స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మదనపల్లిని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని తెలిపారు. "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా

పట్టణంలో శాశ్వత పరిశుభ్రత సాధించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు కొనసాగించాలని పేర్కొన్నారు.

సప్లైస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు

హోటళ్లు, రెస్టారెంట్లలో ముమ్మర తనిఖీలు

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వంట సామాగ్రి పరిశీలన

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 23: ప్రజాఫిర్యాదుల పరిష్కర వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం జిల్లా పరిధలో గూడూరు పట్టణ, నేషనల్ హైవే వెంబడి హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తూకాలు, కొలతల ఖచ్చితత్వం, కమర్షియల్ గ్యాస్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ,లీగల్ మెట్రాలజీ శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించబడినవి.
ఈ సంయుక్త తనిఖీలలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, గడువు తేదీలు, నిల్వ విధానాలు, వంటశాలల పరిశుభ్రత, త్రాగునీటి సదుపాయాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. అలాగే వినియోగదారులకు అందజేస్తున్న ఆహార పదార్థాలు ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు మరియు కొలత పరికరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించి, సంబంధిత ధృవీకరణ ముద్రలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి , అందులో ముద్రలేని కటాలను గుర్తించి కేసులను నమోదు చేశారు. తనిఖీల సందర్భంగా పలు సంస్థలలో లైసెన్సులు, నమోదు ధృవపత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట్ల సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక హోటల్ నందు వంటగది నందు ఎక్సపైరీ కాబడిన ప్యాకెట్లను గుర్తించి కేసు నమోదు చేసినారు.
విద్యానగర్ సర్కిల్ నేషనల్ హైవే నందు కల హోటళ్ల నందు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలోఆహార పదార్థములను ఉంచి ఫ్రిజ్ లలో నిల్వచేయరాదని ఆదేశించారు. ఫ్రిడ్జ్ లలో నిల్వవుంచిన మాంసాహారమును 15 కేజీ లను ధ్వంసము చేయడం జరిగింది . వివిధ డాబాలు రెస్టారెంట్లలో వంట గదులు అపరిశుభ్రముగా ఉండటం గుర్తించి ఒక రెస్టారెంట్ నకు ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీచేసినారు.
ముఖ్యముగా వంట గదులలో ఫ్లోరింగ్, సీలింగ్, గోడలు పరిశుభ్రముగా ఉండునట్లు ఆదేశించారు. ప్రతి దినము హోటల్ నందు వ్యాపారము ముగిసిన పిదప, హోటల్ ఇంచార్జ్ తమ సిబ్బంది చేత వంటగది, డైనింగ్ ఏరియా మరియు పరిసరాలను పూర్తిగా శుభ్రపరచుకోవలసినదిగా ఆదేశించడమైనది. అదే విధముగా ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన గుర్తింపు పొందిన పెస్ట్ కంట్రోల్ సంస్థల చేత వారానికి ఒక సారి పూర్తి స్థాయిలో తమ హోటల్ ప్రాంగణము మొత్తం పెస్ట్ కంట్రోల్ చేయించవలసినదిగా ఆదేశించడమైనది. ప్రతి దినము వంటశాలలు శుభ్రముగా ఈగలు, ఎలుకలు, పురుగులు వంట ప్రదేశములో లేకుండా చూసుకోవాలి. లైసెన్స్ ఉన్న పెస్ట్ కంట్రోల్ సేవల్ని ఉపయోగించాలి మరియు రికార్డు మెయింటైన్ చేయాలి.

ఆహార ప్రాంగణము, రూపకల్పన :
ఆహార తయారీ ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ధూళి, చెత్త మొదలైనవాటిని తొలగించిన స్థితిలో ఉండాలి. నేలలు, గోడలు మరియు పైకప్పులు శుభ్రంగా మరియు హైజీనిక్‌గా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయము సక్రమముగా ఉండాలి, ఫ్లై క్యాచర్స్, నెట్లూ, డోర్ క్లోజర్స్ ఏర్పాటు చేయాలి.

పరికరాలు, కంటైనర్లు:
పరికరాలు తుప్పు లేకుండా, నాన్‌టాక్సిక్, శుభ్రపరచదగినవి మరియు ఫుడ్ గ్రేడ్ మెటీరియల్‌తో తయారైనవిగా ఉండాలి. వంట పరికరాలను శుభ్రంగా ఉంచాలి.

నీటి సరఫరా:
కేవలం శుభ్రమైన మరియు తాగదగిన నీరు మాత్రమే ఆహార తయారీకి మరియు తాగడానికి వాడాలి.

ఆహార తయారీ:
ఆహారం శుభ్రమైన మరియు హైజీనిక్ పరిస్థితుల్లో మాత్రమే తయారుచేయాలి. భద్రతతో కూడిన ముడి పదార్థాలు మాత్రమే వాడాలి. ఆహారం కలుషితానికి గురికాకుండా కాపాడాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి.
ఆహార నిల్వ:
ముడి ఆహార పదార్థాలు మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. నిల్వ ప్రదేశం శుభ్రంగా, పొడిగా మరియు పురుగుల నుంచి రక్షణ కలిగినదిగా ఉండాలి. మూత ఉన్న పాత్రలలో ఆహారం నిల్వ ఉంచాలి. వేడి పదార్థాలను తయారు చేసిన పిదప 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత తక్కువ కాకుండా వినియోగదారులకు వడ్డించాలి. దీనికిగాను తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. చల్లని ఆహార ప్రదార్థములను తగు శీతలీకరణ ఉష్ణోగ్రతలో వినియోగదారులకు అందించాలి.

సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత:
ఆహార కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి. శుభ్రమైన యూనిఫామ్, గ్లోవ్స్, తలకప్పు ధరించాలి మరియు సబ్బుతో చేతులు కడుకునే సదుపాయాన్ని కల్పించాలి.

వ్యర్థాల పారవేత:
మూత కలిగిన డస్ట్ బిన్స్ మాత్రమే ఉపయోగించాలి. చెత్తను క్రమం తప్పకుండా మరియు సురక్షితంగా పారవేయాలి.

రికార్డుల నిర్వహణ:
ముడి పదార్థాలు, సరఫరాదారులు, శుభ్రపరిచే షెడ్యూల్స్ వంటి విషయాల రికార్డులు నిర్వహించాలి.

లైసెన్స్ :
ఖీూూ× లైసెన్స్ ను హోటల్ నందు స్పష్టంగా ప్రదర్శించాలి. సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ శిక్షణ అందించాలి. వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకము ఉంచాలి మరియు స్పందించాలి.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. లీగల్ మెట్రాలజీ తరపున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి రెండు రెస్టారెంట్ లపై కాటాలకు ముద్రలు లేవని రెండు కేసులు నమోదు చేసినారు.
ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ యన్ . మద్దులేటి, తూనికలు కొలతల శాఖ తరపున లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ రమాదేవి మరియు సివిల్ సప్లయిస్ శాఖ తరపున లక్ష్మి నారాయణ రెడ్డి,ఏ. యస్. ఓ పాల్గొన్నారు.

పీలేరులో ఘనంగా నల్లారి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

పీలేరు, మనసులో మాట మే 23:
పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు నల్లారి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు పీలేరు పట్టణంలో ఘనంగా, కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి అమర్నాథ్ రెడ్డి కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారసుడిగా, యువతకు స్ఫూర్తిగా అమర్నాథ్ రెడ్డి నిలవాలి. ప్రజాసేవలో తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకోవాలని కూటమి నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిమానులు కోరుకున్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణం కూటమి ఫ్లెక్సీలు, బాణాసంచా కాల్పులతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యకర్తల కేరింతలు, "నల్లారి అమర్నాథ్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి" అనే నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర,ఏసాపల సూరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు,నల్లారి రియాజ్, మొహమ్మద్ పీర్, షాఖత్, శ్రీకాంత్, వెంకీ, సురేష్ , ఖాదర్ ప్రసాద్ పీలేరు నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ అధ్యక్షులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి పోలీస్ గ్రౌండ్స్‌లో షీటర్లకు ఎస్పీ మెగా కౌన్సెలింగ్

సూళ్ళూరుపేట సర్కిల్ నుండి ప్రత్యేక బస్సులో 30 మందిని తీసుకెళ్లిన సీఐ ఎం. మురళీకృష్ణ

సూళ్ళూరుపేట (మనసులో మాట) మే 23
సమాజంలో మార్పు తీసుకురావడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు (ఐపీఎస్) ఆధ్వర్యంలో శనివారం తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి "మెగా కౌన్సెలింగ్" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, గంజాయి ముద్దాయిలు, పోక్సో మరియు దొంగతనం కేసులలో రికార్డు ఉన్న సుమారు 470 మంది షీటర్లకు ఎస్పీ గారు స్వయంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సబ్ డివిజన్ నుండి మొత్తం 70 మంది హాజరుకాగా, అందులో సూళ్ళూరుపేట సర్కిల్ పరిధి ప్రత్యేకంగా నిలిచింది. సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని, తమ సర్కిల్ పరిధిలోని 30 మంది రౌడీ షీటర్లు, గంజాయి ముద్దాయిలు, పోక్సో మరియు దొంగతనం కేసుల షీటర్లను తిరుపతికి తరలించేందుకు ప్రత్యేకంగా ఒక బస్సును ఏర్పాటు చేశారు. సీఐ ఎం. మురళీకృష్ణ పర్యవేక్షణలో సూళ్ళూరుపేట ఎస్సైలు గంటా అజయ్ కుమార్,సుబ్రహ్మణ్యంరాజు,తడ ఎస్సై కొండప్పనాయుడు మరియు పోలీస్ సిబ్బంది స్వయంగా ఆ బస్సులో ఈ 30 మందిని సురక్షితంగా తిరుపతి పోలీస్ గ్రౌండ్స్‌కు తీసుకువెళ్లారు ?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో రౌడీయిజం, గంజాయి రవాణా, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. అనంతరం పోలీసులు యువతకు హితవు పలుకుతూ.. క్షణికావేశంలో తప్పుడు మార్గాల్లోకి వెళ్లి మీ బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దు. మీ వెనుక మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలు ఉన్నాయి. మన సూళ్ళూరుపేట, తడ పరిసర ప్రాంతాలలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఉన్నాయి. చెడు సావాసాలు వీడి ఆయా పరిశ్రమల్లో గౌరవప్రదమైన ఉద్యోగాలు లేదా ఉపాధి అవకాశాలు పొంది, కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేట, తడ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది
శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్

ధర్మవరం మే 23 (మనసులో మాట) రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి-గాంధీనగర్-కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులకు సహాయకులకు భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను వైద్యులు, నర్సులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు పుట్టపర్తి బాబా ఆశీస్సులు మేరకు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి ఈ సేవా కార్యక్రమం దాతగా శ్రీ సత్యసాయి సేవా సమితి వారే నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా భోజనంతోపాటు స్వీట్ ని కూడా పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంలాగా మారాయని, అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు తెలిపారు. దాతలు కూడా ముందుకొచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి తరపున శ్రీ సత్య సాయి సేవ సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు

తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తిగల దాతలు సెల్ నెంబర్ 9966047044 గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

పలమనేరు లయన్స్ క్లబ్ పచ్చదనం పెంపు

పలమనేరు మే 23 (మనసులో మాట)పలమనేరు లయన్స్ క్లబ్ పచ్చదనం పెంపు కార్యక్రమాల్లో భాగంగా బదిలీపై వచ్చిన ఎఫ్ ఆర్ ఓ చాంప్లా నాయక్ శనివారం క్లబ్‌ను సందర్శించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం మీరు ఎన్జీవోలు (ఎన్జీవోస్) ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సీడ్ బాల్స్ (సీడ్ బాల్స్) తయారుచేయాలని ఆయన సూచించడం చాలా గొప్ప ఆలోచన.సీడ్ బాల్స్ ద్వారా అడవులను ఖాళీ ప్రదేశాలను పచ్చని వనంగా మార్చడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.
సీడ్ బాల్స్ తయారుచేసే విధానం అనుసరించాల్సిన పద్ధతులు:
కావలసిన పదార్థాలు: సారవంతమైన ఎర్రమట్టి, కంపోస్ట్ (ఎరువు) లేదా వర్మీ కంపోస్ట్ నీరు స్థానిక మొక్కల విత్తనాలు తోపాటు వేప, చింత, రేగు, కానుగ మొదలైనవి).తయారీ విధానంముందుగా 3 వంతుల మట్టిని, 1 వంతు కంపోస్ట్‌ను బాగా కలపాలి.కొద్దిగా నీటిని జల్లుకుంటూ పిండి ముద్దలాగా కలుపుకోవాలి.ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా (బంతులుగా) చేసుకోవాలి.
ప్రతి బంతి మధ్యలో 2 లేదా 3 విత్తనాలు పెట్టి, వాటిని గుండ్రని బాల్స్ లా చుట్టాలి.
ఆరబెట్టడం: తయారుచేసిన సీడ్ బాల్స్‌ను ఎండలో కాకుండా, నీడలో 24 నుండి 48 గంటల పాటు గట్టిపడే వరకు ఆరబెట్టాలి.
విత్తే విధానం: వర్షాకాలం ప్రారంభమైన తర్వాత వీటిని ఖాళీ ప్రదేశాలలో కొండ ప్రాంతాలలో లేదా అటవీ సరిహద్దుల్లో చల్లవచ్చు. వాన పడినప్పుడు మట్టి కరిగి విత్తనాలు మొలకెత్తుతాయి.ఈ బృహత్తర కార్యక్రమానికి అటవీ శాఖ అధికారుల సహకారం స్థానిక ప్రజల భాగస్వామ్యం తోడైతే పలమనేరు పరిసర ప్రాంతాల్లో గొప్ప పచ్చదనాన్ని తీసుకురావచ్చును అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జై శంకర్, చంద్రమౌళి, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిపట్ల సుబ్రహ్మణ్యం మృతికి ఎమ్మెల్యే సంతాపం

పలమనేరు మే 23(మనసులో మాట)పలమనేరు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ రాయ ల్ తండ్రి, ప్రముఖ వ్యాపారవేత్త అయిన నెల్లిపట్ల సుబ్రహ్మణ్యం మృతికి శాసన సభ్యులు అమ రనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్రహ్మణ్యం శనివారం మృతి చెందారు. దీంతో బైరెడ్డిపల్లి మండలంలోని నెల్లిపట్ల గ్రామానికి స్థానిక టీడీపీ నేతలతో ఎమ్మెల్యే కలసి వెళ్ళి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ తో పాటు వారి కుటుంబీకులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో టీడీపీ నాయకులు గిరిబాబు, నాగరాజు, బిఆర్సి కుమార్, కిరణ్ కుమార్,గోవర్ధన్, జయన్న తదితరులున్నారు.

మంగళగిరి శిక్షణ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంచం దయాకర్

నెల్లూరు /వాకాడు, (మనసులో మాట)మే 23:మంగళగిరిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శిక్షణ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి కుంచం దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుంచం దయాకర్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై నాయకులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఇద్దరు మంత్రులకు గంగమ్మ జాతరకు ఆహ్వానం

పలమనేరు మే 23(మనసులో మాట) పొండిచ్చేరి ప్రాంతానికి చెందిన ఇద్దరు మంత్రులైన నారాయణస్వామి, రాజవేలును మర్యాదపూర్వకంగా కలసి ఇద్దరు మంత్రులను శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించిన పలమనేరు గంటవూరు బీసీ కాలనీ చెందిన తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ వారిని మా ఊరిలో జరిగే గంగమ్మ జాతరకు రావాలని ఆహ్వానించారు.

ఆసుపత్రికి చెడ్డపేరు తెస్తే సహించేది లేదు

మెరుగైన సేవలందించి ఆసుపత్రికి మంచి పేరు తేవాలి

పలమనేరు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

పలమనేరు మే 23 (మనసులో మాట):పలమనేరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చెడ్డ పేరు తీసుకొస్తే సహించేది లేదని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచించారు. ఆసుపత్రిలో సేవలు సరిగా లేవంటూ ఓ మహిళ సోషియల్ మీడియాలో పెట్టిన పోస్ట్ పై ఆయన వెంటనే స్పందించారు. దీంతో శనివారం ఎమ్మెల్యే ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి పరిసరాలతో పాటు అన్ని వార్డులను రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలు కీలక సూచనలు చేశారు.ఆసుపత్రికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు నిరంతరాయంగా తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదగా మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, అవసరమైన పరికరాలు, వస్తువులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అయితే వైద్య సిబ్బంది సేవాభావంతో పనిచేస్తేనే ప్రజల్లో ఆసుపత్రిపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి ఉద్యోగి సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ తో పాటు రమేష్, నదీం తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ చేస్తూ లారీలోనే డైవర్ మృతి

తిరుపతి జిల్లా బ్యూరో మే 23 (నాగలాపురం)(మనసులో మాట): తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కారణి సమీపంలొ డాబాలో ఒకరు చనిపోయారు.ఓ గ్యాస్ ట్యాంకర్ శుక్రవారం రాత్రి డాబా వద్దకు వచ్చింది. అక్కడ పార్కింగ్ చేసి వాహనాల్లో డ్రైవర్ నిద్రపోయాడు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో లారీ డ్రైవర్ లు గమనించగా లారీ లోనే డ్రైవర్ చనిపోయాడు. డాబా నిర్వాహకులు పోలీసు సమాచారం అందించారు. మృతుడు తమిళనాడు రాష్ట్రంలో నమకల్ కు చెందిన శవంగా గుర్తించినట్లు నాగలాపురం ఎస్ఐ సునీల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తివేడు ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారు.

సమాజ మార్పుకు సాహిత్యమే ఆలంబన

కడప, మనసులో మాట, మే,23, సమాజంలో మార్పు రావాలంటే సాహిత్యాన్ని ఆలంబనగా చేసుకొని విద్యావ్యవస్థలో మార్పులు తేవాలని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా శాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్ ఈశ్వర రెడ్డి అన్నారు. తిరుపతిలోని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం 20 రాష్ట్ర మహాసభలో పాల్గొన్నారు. మూడవ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో విలువలు పెంచడానికి సాహిత్యం వాహికగా పనిచేస్తుందన్నారు. విద్యార్థులు పెడదారిలో నడుస్తూ, మానవ విలువలకు దూరం అయిపోతున్నారని అందుకు కారణం చదువుతున్న విద్యలో సారం లేకపోవడమేనని పేర్కొన్నారు. బాల్య విద్య స్థాయిలో వేమన పద్యాలను బోధించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందన్నారు. అభ్యుదయ సాహిత్యం శాస్త్రీయ ఆలోచనల పునాదిగా ఉంటుందని, ఇలాంటి సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని మరింత లోతుగా అవగాహన చేసుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. చదువులో సంపాదించుకోవడం ఎలాగో నేర్పినంతగా, సంతోషంగా ఎలా ఉండాలో నేర్పలేకపోతున్నామన్నారు. ఈ సమావేశంలో అభ్యుదయ సాహిత్యం దశ దిశ అనే అంశంపై ఆచార్య మధురాంతకం నరేంద్ర, యువత సాహిత్యం అనే అంశంపై జిఎస్ చలం మాట్లాడారు. తెలుగు రచయితలు మూరిసెట్టి గోవింద్, నాదెండ్ల శ్రీమన్నారాయణ పాల్గొని ప్రసంగించారు. అరసం రాష్ట్ర మహాసభల్లో కడప జిల్లా నుండి డాక్టర్ కె . సంజీవమ్మ, డాక్టర్ మాచిరెడ్డి, డాక్టర్ ఎం.ప్రభాకర్, డాక్టర్ టి. సురేష్ బాబు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో ఫాసిస్ట్ శక్తుల కట్టడి

కమ్యూనిజం లేని భారత్ లేదు

అభ్యుదయ రచనలతో ప్రజల్లో చైతన్యం

మూఢత్వం లేని సమాజం అరసం లక్ష్యం

అరసం మహాసభల్లో వక్తలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23 ప్రగతిశీల శక్తులు, వామపక్ష వాదులు తమ ఎజెండాలను పక్కనపెట్టి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తేనే దేశంలో ఫాసిస్ట్ శక్తులను కట్టడి చేయవచ్చునని ప్రజాస్వామ్య రచయితల వేదిక జాతీయ సమన్వయకర్త ఆచార్య కాత్యాయని విద్మహే పేర్కొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర 23వ మహాసభలు తిరుపతిలో శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో ఉదయం అరసం జెండాను రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి సంజీవమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో డాక్టర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిజం ను సుస్థిర పరచేందుకు అరసం ఏర్పడింది అన్నారు. నాటి నుండి రచయితలు చేసిన అనేక రచనలు సమాజం లో చైతన్యం తీసుకు వచ్చాయని అన్నారు. నేడు ప్రగతి శీల శక్తులు అనైక్యంగా ఉన్నాయని, ఫాసిస్టు శక్తులు మాత్రమే ఐక్యంగా ఉన్నాయని తెలిపారు . ఈ ధోరణి దేశానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రగతి శీల శక్తులకు ఎవరి ఎజెండాలు వారికి ఉన్నా, ఐక్య కార్యాచరణను బలంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. మార్క్సిస్టు దృక్పథంతో పని చేస్తున్న వారు అసమానతలు లేని, మూఢత్వం లేని సమాజం కోసం కలిసి పోరాటం సాగించాలి అని చెప్పారు. నేడు మతం సమాజాన్ని నడిపించే దారుణ పరిస్థితి దాపురించిందని విమర్శించారు. అభ్యుదయ ఉద్యమాల్లో అస్తిత్వం ఉండడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, ఐక్య వామపక్ష ఉద్యమాలు బలపడితే దేశాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రశ్నించే వారిపై అర్బన్ నక్సలైట్లు అని ముద్ర వేసి, కేసులు పెట్టడాన్ని విమర్శించారు. అదే రాముడిని కొలిచే వాడిని దేశ భక్తుడిగా కీర్తిస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో లౌకిక, ప్రజాస్వామ్య, వామ పక్ష వాదులు ఏక తాటి పైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయమైన భారతదేశం ఏర్పడుతుందని సంఘసంస్కరణ ఉద్యమం నిరూపించిందని అన్నారు. విచ్చలవిడి తనంతో అసమానతలు పెరిగి , దోపిడి దారులు ఎక్కువ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రజాస్వామ్యం అని, అధికారం లోకి వచ్చాక తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి లేనివి ముందుకు తీసుకొస్తారని, నిర్లిప్తంగా ఉండకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేశాన్ని కాపాడేందుకు ప్రగతి శీల శక్తులు ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని అన్నారు. అరసం తెలంగాణ నాయకులు వేల్పుల నారాయణ మాట్లాడుతూ అస్తిత్వ ఉద్యమాల సంఖ్య పెరుగుతోందని, కులాల పరంగా, మతాల పరంగా రచయితల సాహితీ సంఘాలు ఏర్పడుతుండటం ప్రమాదకరంగా మారుతోందని అన్నారు. మతాల పరంగా రచనలు చేసి సోషల్ మీడియాలో రెచ్చ గొడుతున్నారని విమర్శించారు. విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు హాజరై అన్ని కార్మిక సంఘాల నాయకులు కార్మిక ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలునిచ్చారని గుర్తు చేశారు. నేడు అరసం మహాసభల్లో కూడా రచయితల ఐక్యత అనివార్యం అని తీర్మానాలు చేయడం శుభ పరిణామం అన్నారు. సమాజం ఏమౌతుందో అన్న ఆవేదన ప్రతిఒక్కరి లో ఉంది అని పేర్కొంటూ, అరసం నాయకత్వం వహించి అభ్యుదయ భావజాలం తో రచనలు చేస్తున్న అందరినీ ఒక గొడుగు కిందకు తీసుకొని రావాలి అని కోరారు. విద్యార్థులు, యువత లో చైతన్యం తీసుకొచ్చేందుకు అరసం చేసే కృషికి విశాలాంధ్ర సహకారం అందిస్తుందని తెలిపారు. విరసం రాష్ట్ర బాధ్యులు బాబ్జీ మాట్లాడుతూ అనేక నిర్బంధాలు, ఆటుపోట్లను ఎదుర్కొని రచనలు చేయడం అంత సులభం కాదని అన్నారు. కాలానికి మరింత పదును పెట్టాల్సిన నేపథ్యం నేడు దేశం లో నెలకొందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు నేటి పాలకులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మతాన్ని ప్రజల పై రుద్దుతోన్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే రచయితలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. అరసం కు విరసం తరపున సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా అరసం ఆధ్వర్యం లో అనేక రచనలు చేసి సమాజం లో చైతన్యం తీసుకొచ్చేందుకు రచయితలు కృషి చేశారని అన్నారు. అభ్యుదయ వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాకం నాగరాజు స్వాగత ఉపన్యాసం చేస్తూ వామ పక్ష భావజాలానికి కాలం చెల్లింది అనే వారికి తగిన సమాధానం చెప్పాలని అన్నారు. కమ్యునిజం లేని భారత దేశం లేదని పేర్కొన్నారు. ఈ మహాసభలు అభ్యుదయ రచనలకు మరింత ఊతం ఇవ్వనున్నట్లు తెలిపారు. అరసం ప్రత్యేక సంచికగా తీసుకొచ్చిన విశాలాక్షి మాస పత్రికను సాకం నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వేదిక పైకి అతిథులకు గంటా మోహన్ స్వాగతం పలికారు. వల్లూరి శివకుమార్ గత మహాసభల నుండి ఈ మహాసభల వరకు మృతి చెందిన రచయితలకు వల్లూరి శివ ప్రసాద్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు చిన్నం పెంచలయ్య, నాగరాజు, చారులత, గుర్రప్ప లు ఆలపించిన ఉద్యమ గేయాలు అక్కట్టుకున్నాయి.

ధర్మవరం వార్డుల పునర్విభజనలో అక్రమాలు -- తుంపర్తి కాలనీకి న్యాయం చేయాలి..

జనాభా పట్టిక విడుదల చేసి ఎస్సీ, బీసీ రిజర్వేషన్లను కాపాడాలి: సాకే వినయ్ కుమార్

ధర్మవరం మే 23 (మనసులో మాట) మున్సిపాలిటీ విడుదల చేసిన వార్డుల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌లో తీవ్ర లోపాలు, రాజ్యాంగ విరుద్ధ అంశాలు ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ తెలిపారు. ధర్మవరంలో నిర్వహించిన ఉమ్మడి ప్రజా సంఘాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వార్డుల వారీ జనాభా పట్టికను బహిర్గతం చేయకుండా వార్డుల సరిహద్దులు నిర్ణయించడం వల్ల ఎస్సీ, బీసీ రిజర్వేషన్లకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల సంఖ్యను 40 నుంచి 48కు పెంచుతున్న నేపథ్యంలో తుంపర్తి కాలనీలో నివసిస్తున్న వేలాది మంది పేద కుటుంబాలను మున్సిపాలిటీలో విలీనం చేయకుండా మినహాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వార్డుల వారీ జనాభా పట్టికను విడుదల చేసి, ఎస్సీ , బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని, తుంపర్తి కాలనీని మున్సిపాలిటీ పరిధిలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభ్యంతరాల పరిశీలన కోసం అదనపు గడువు ఇచ్చి బహిరంగ ప్రజా విచారణ నిర్వహించాలని కోరారు. ఈ మేరకు ఉమ్మడి ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే తదుపరి పరిపాలనా చర్యల కోసం ఆ వినతిపత్రం

ప్రతిని ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో కూడా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కేసగల్ల వెంకటేష్, ఆమ్ ఆద్మీ ఇన్‌చార్జ్ కుమ్మర హరికృష్ణ, ఆర్ఎస్‌పీ పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర, ఎస్సీ జన సంఘం ఆంధ్ర--కర్ణాటక స్టేట్ ఇన్‌చార్జ్ సాకే కుళ్లాయప్ప, బీఎస్పీ నాయకులు రాచర్ల నారాయణస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా తుది నోటిఫికేషన్ విడుదల చేస్తే ప్రజా ఉద్యమాలతో పాటు చట్టపరమైన పోరాటం కూడా చేపడతామని నాయకులు హెచ్చరించారు.

నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించండి

కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 23

నాణ్యత మరియు పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.), నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ పిలుపు మేరకు శనివారం సాయంత్రం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=– ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, నాణ్యమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ూ×=) కార్యక్రమం నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ మేరకు క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

1.సన్నాహాలు, శిక్షణ మరియు ముద్రణ
05.06.2026 శీ 14.06.2026

2.దీూల ద్వారా ఇంటింటి పర్యటనలు
15.06.2026 శీ 14.07.2026

3.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ
14.07.2026

4.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
21.07.2026

5.దావాలు మరియు అభ్యంతరాల కాలం
21.07.2026 శీ 20.08.2026

6.నోటీసు దశ / పరిష్కారానికి సంబంధించిన దావాలు ఉ అభ్యంతరాలు
21.07.2026 శీ 18.09.2026

7.తుది ఓటర్ల జాబితా ప్రచురణ
22.09.2026 ఉంటుందని తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల విభజన ప్రతిపాధనపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల జాబితాలు రెండు రోజుల్లో సమర్పించాలని కోరారు. జూన్ 10 నుండి 13 వరకు జరిగే బి.ఎల్.ఏ ల ఒరియంటేషన్ కార్యక్రమం కు తప్పక హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

తప్పిపోయిన గృహిణి చెరువులో ఆత్మహత్య

ధర్మవరం మే 23 (మనసులో మాట)

పట్టణంలోని తొగట వీధికి చెందిన ఆదినారాయణ భార్య ఎల్లపు చౌడమ్మ (64) శుక్రవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఎవరికి తెలుపకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ సందర్భం గా కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో తప్పిపోయినదని ఫిర్యాదు చేశారు. తదుపరి శనివారం రోజు చెరువులో ఒక మహిళ శవం వేలాడుతుండగా, స్థానికులు గమనించి వన్ టౌన్ పోలీసులకు తెలియజేశారు. తదుపరి తప్పిపోయిన గృహిణి ను చెరువులో తేలాడిన మహిళా శవం ఎల్లపు చౌడమ్మదేనని గుర్తించడం జరిగింది. దీంతో వన్ టౌన్ పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్లపు చౌడమ్మకు మతి సునీతం లేదని, సంబంధం లేని మాటలు మాట్లాడుతూ ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కులం పేరుతో దూషించినందుకే హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై దాడులు జరిగాయి..

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం మే 23 (మనసులో మాట)

ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై కులం పేరుతో దూషించినందుకే వ్యక్తిగత దాడులు జరిగాయని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి కులం పేరుతో తిట్టడం నిజంగా తప్పిదమే నని, అంతేకాకుండా మా వాళ్లు కూడా దాడి చేయడం తప్పు అని వారు స్పష్టం చేశారు. మా కార్యకర్తలు వ్యక్తిగతంగా ఎందుకు కామెంట్ చేశావని ప్రశ్నించినందుకు ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందన్నారు. కానీ కుటుంబ, వ్యక్తిగత విషయాలు మాట్లాడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. పాలనాపరంగా ఏవైనా విమర్శలు చేస్తే సహించమన్నారు.

ఎవరైనా సరే హద్దుల్లో ఉండకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. అంజన్ రెడ్డి లాయర్ ఎవరితో బలంతో మాపై ఇలాంటి వాక్యాలు చేయడం సమంజసం కాదు అని వారితో పలికారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఐక్యతను దెబ్బతీయాలని చూస్తున్నారని వారు తెలిపారు. గతంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని కూడా వచ్చే పుట్టినరోజుకు నిన్ని హతమార్చామని తెలపడం జరిగిందన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇలాంటి వాటిని ఉపేక్షించే పరిస్థితి ఉండదు అని వారు తెలిపారు. హైకోర్టు న్యాయవాది తనకు వ్యక్తిగతంగా తెలియదని తెలిపారు. దూషణలు చేయడం సరి కాదన్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే కొందరు పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు చేస్తున్నారని వారు ఆరోపించారు. అభివృద్ధిపై ఎవరైనా నేరుగా ప్రశ్నించవచ్చునని ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉందని వారు తెలిపారు. అయితే హింస, వ్యక్తిగత దాడులను తాను పూర్తిగా ఖండిస్తున్నానని వారు స్పష్టం చేశారు.

మంచి విద్యతో పాటు విలువలు కూడా అవసరం

-- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం మే 23 (మనసులో మాట) మంచి విద్యతో పాటు విలువలు కూడా విద్యార్థులకు నేర్పాలని ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగలూరులో ఫజిలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీలను ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉన్నారని, అలాంటి సమయంలో ఇంగ్లీష్ మీడియం విద్య ద్వారా పిల్లలకు మెరుగైన భవిష్యత్తు నిర్మించవచ్చన్నారు. నాగలూరు ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి సంస్కా రం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలు కూడా నేర్పించే విధంగా విద్యాబోధన ఉండా లని మంత్రి సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, భద్రత, నాణ్య మైన బోధన, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఫజీలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ విద్యను అందించాలని సూచిం చారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విద్యాసంస్థ ముందుకు సాగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

అంజన్ రెడ్డి దాడి కేసులో 6 మందిపై కేసు నమోదు.. వన్ టౌన్ ఇన్చార్జ్ సిఐ రెడ్డప్ప

ధర్మవరం మే 23 (మనసులో మాట) ఇటీవల అంజన్ రెడ్డి పై బిజెపి అనుచరులు దాడి చేశారు. దీంతో హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి బిజెపి అనుచరులైన ప్రవీణ్ కుమార్ యాదవ్ రమేష్ యాదవ్ జూటూరు వెంకటేష్, హరీష్ బాబు వై కేసు నమోదు చేయడం జరిగిందని వన్ టౌన్ సిఐ ఇన్చార్జి రెడ్డప్ప తెలిపారు. మరో ఇద్దరు పేర్లు తెలియాల్సి ఉందని, త్వరలోనే వారిపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు. కులం పేరుతో దూషించాడని హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై కేసు నమోదు;; ఇటీవల కొన్ని రోజుల కిందట హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై బిజెపి అనుచరులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి చేసిన విషయంలో ఓ కులం పేరుతో న్యాయవాది అంజన్ రెడ్డి దుర్భాషలాడాడని తెలుపుతూ అతనిపైన బత్తలపల్లి మండలం డి చెర్లోపల్లి కి చెందిన గుజ్జల రవితేజ ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం జరిగిందని వన్టౌన్ పోలీసులు తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఘన స్వాగతం

పలమనేరు మే 23(మనసులో మాట): చిత్తూరు జిల్లా లోని పూతలపట్టు నియోజకవర్గంలోని కండ్రిగ గ్రామ ంలో నిర్వహించిన "సంజీవని" ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి గారు హెలిప్యాడ్ వద్దకు చేరుకుని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం మే 23 (మనసులో మాట) పట్టణంలోని పోతుకుంట శివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి స్వయంగా పార పట్టుకుని రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, కార్యక్రమం నిర్వహించిన ప్రాంతాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం స్థానిక ప్రజలతో మరియు మున్సిపల్ కార్మికులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఒక స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, తద్వారా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరింత విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో మే 22 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా మార్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సుమారు 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రయత్నం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం వంటి చర్యల వల్ల డ్రైనేజీలు మూసుకుపోయి వర్షాల సమయంలో రోడ్లపై మురుగు నీరు చేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్చార్జి ఆర్డీవో బి సువర్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఈ.ఈ సాయికృష్ణ, డి.ఈ వీరేష్, ప్రకాష్, టిపిఆర్ఓ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నేతలను అరెస్టులను ఖండిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23 పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి అలిపిరి వద్ద దశాబ్దాలుగా తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం కనికరం లేకుండా దౌర్జన్యం చేశారు. శనివారం ఉదయం 6 గంటలకే స్పెషల్ ఫోర్స్, జెసిబిలు, ట్రాక్టర్లతో విరుచుకుపడి సుమారు రూ.40 వేల నుంచి రూ.50 వేల విలువైన 25కి పైగా తోపుడుబండ్లను నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేసి ఎత్తుకెళ్లారు. అడ్డుకునేందుకు వచ్చిన మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా బలవంతంగా లాగిపడేసి దౌర్జన్యం చేశారు. ఈ ఘటనలో ఒక మహిళా వ్యాపారి చేయి విరిగిన ఘటన అత్యంత హేయమైనదిగా సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. గత 40 ఏళ్లుగా అలిపిరి నుంచి జూపార్క్ వరకు ఈ చిరు వ్యాపారులు శ్రీవారి భక్తులకు పసుపు, కుంకుమల విక్రయంతో పాటు, రూ.20--30లకే తాజా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ సేవలందిస్తున్నారు. బడా హోటళ్ల దోపిడీకి గురికాకుండా భక్తుల కడుపు నింపుతున్న ఈ పేదల జీవనాధారాన్ని ధ్వంసం చేయడం అమానుష చర్య. కొత్తగా ఏర్పాటైన ఈట్ ఫుడ్ వ్యాపారాలకు మేలు చేయడం కోసం కూటమి ప్రభుత్వం పేద చిరు వ్యాపారులపై కుట్రపూరితంగా జెసిబిలను ప్రయోగించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని సిఐటియు ఆరోపిస్తోంది. అధికారుల అత్యుత్సాహాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన సిఐటియు నాయకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.బాలసుబ్రహ్మణ్యం, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్. లక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. మునిరాజాలను బలవంతంగా కిందపడేసి అరెస్టు చేశారు. వారిని వెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి 151 సెక్షన్ కింద కేసులు నమోదు చేసి సాయంత్రం వరకు నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని హెచ్చరించింది. నగరంలో బడా ఆక్రమణలు అధికారులకు కనిపించకపోవడం వారి పక్షపాత వైఖరికి నిదర్శనమని నాయకులు విమర్శించారు. భవానీ నగర్ నుంచి కేటీ రోడ్ వరకు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి కపిలతీర్థం, అలిపిరి వరకు ఫుట్‌పాత్‌లు కనబడని పరిస్థితి నెలకొని ఉన్నా, టౌన్ ప్లానింగ్ మరియు మున్సిపల్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. స్కూళ్లు, కాలేజీలు, షాపింగ్ మాల్స్, దేవాలయాల పరిసరాల్లో రహదారులు ఆక్రమించబడినా నిర్లక్ష్యం చూపుతూ, కేవలం చిరు వ్యాపారులపై మాత్రమే చర్యలు తీసుకోవడం అన్యాయమని సిఐటియు మండిపడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో నాయకులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ధ్వంసమైన బండ్లు, సామాగ్రికి మున్సిపాలిటీయే పూర్తి బాధ్యత వహించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, అలాగే 2018లో అప్పటి కమిషనర్ పరిశీలించి ఇచ్చిన విధంగా యథావిధిగా అదే ప్రాంతంలో వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ధర్నా అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారికి, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మున్సిపల్ యంత్రాంగమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, నగర ప్రధాన కార్యదర్శి ఎం. మాధవ కృష్ణ, నాయకులు వాసు, మురళి, శీను, మునిరత్నం, శోభ, మంజుల, భాష, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి కేంద్రంని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి. నారాయణ్ నాయక్

ధర్మవరం మే 23 (మనసులో మాట) విత్తన శుద్ధి కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మండల కేంద్రంలోని శ్రీ సాయి సీడ్స్ విజేత అగ్రిటెక్ ప్రాసింగ్ ప్లాంట్ను నారాయణ నాయక తో పాటు ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య పరిశీలించడం జరిగింది. విత్తన శుద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టోన్ రిమూవర్ యంత్రాన్ని పరిశీలించారు. వేరుశనగ సేకరణ సరఫరా చేయటానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రాసింగ్ ప్లాంట్ యజమానులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో విత్తన పంపిణీకి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా , విజేత అగ్రిటెక్ యజమాని శ్రీ కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్ఏ ఈశ్వర్ మృతి

కుటుంబంలో విషాదం.. ప్రభుత్వ సహాయం కోరుతున్న బంధువులు.

తిరుపతి జిల్లా బ్యూరో మే 23(పిచ్చాటూరు)(మనసులో మాట): పిచ్చాటూరు మండలంలో వీఆర్ఏగా విధులు నిర్వహి స్తున్న ఈశ్వర్ గురువారం విధులకు హాజరై సాయంత్రం నాగలాపురం మండలం వినో బా నగర్లోని తన నివాసానికి చేరుకున్నారు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఆయన అకస్మాత్తుగా అపస్మారక స్థితికి చేరుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. ఈశ్వర్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతునికి భార్యతో పాటు రెండేళ్ల చిన్నారి కుమార్తె ఉంది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఈశ్వర్ ఆకస్మిక మరణంతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఈశ్వర్ మరణ వార్త తెలిసిన వెంటనే రెవెన్యూ శాఖ సిబ్బంది, సహచర ఉద్యోగులు ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన ఉద్యోగిగా ఈశ్వర్ సేవలను వారు స్మరించుకున్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించి కుటుంబానికి భరోసా ఇవ్వాలని బంధువులు, స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జంతుబలుల నిషేధ చట్టాల అమలుకు నోడల్ అధికారి

కడప జిల్లా ఎస్పీ నచకేత్ విశ్వనాథ్



కడప, మే 23 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచనలు మేరకు జిల్లాలో గోవధ జంతుబ లుల నిషేధ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయనున్నట్లు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గోవధ మరియు జంతుబలుల నిషేధ చట్టం-1977 ప్రకారం గోవధ, జంతుబలులు నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. చట్టాలను అతిక్రమించిన వారు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.

జంతువుల సంరక్షణ చట్టాల అమలు సమర్థవంతంగా జరగేందుకు ఇన్స్పెక్టర్ టి. రెడ్డెప్పను జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. జంతువుల అక్రమ రవాణా, అక్రమ వధలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన పక్షంలో ప్రత్యక్షంగా గానీ, ఫోన్ ద్వారా గానీ జిల్లా స్థాయి నోడల్ అధికారి ఇన్స్పెక్టర్ టి. రెడ్డెప్ప ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 9121100689కు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సూచించారు.

తిరుపతి పోలీస్ గ్రౌండ్స్‌లో షీటర్లకు ఎస్పీ మెగా కౌన్సెలింగ్

సూళ్ళూరుపేట సర్కిల్ నుండి ప్రత్యేక బస్సులో 30 మందిని తీసుకెళ్లిన సీఐ ఎం. మురళీకృష్ణ.

తిరుపతి జిల్లా బ్యూరో మే 23 (మనసులో మాట): సమాజంలో మార్పు తీసుకురావడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు (ఐపీఎస్) ఆధ్వర్యంలో శనివారం తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి "మెగా కౌన్సెలింగ్" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, గంజాయి ముద్దాయిలు, పోక్సో మరియు దొంగతనం కేసులలో రికార్డులో ఉన్న సుమారు 470 మంది షీటర్లకు ఎస్పీ స్వయంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట సబ్ డివిజన్ నుండి మొత్తం 70 మంది హాజరుకాగా, అందులో సూళ్ళూరుపేట సర్కిల్ పరిధి ప్రత్యేకంగా నిలిచింది. సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని, తమ సర్కిల్ పరిధిలోని 30 మంది రౌడీ షీటర్లు, గంజాయి ముద్దాయిలు, పోక్సో మరియు దొంగతనం కేసుల షీటర్లను తిరుపతికి తరలించేందుకు ప్రత్యేకంగా ఒక బస్సును ఏర్పాటు చేశారు. సీఐ ఎం. మురళీకృష్ణ పర్యవేక్షణలో సూళ్ళూరుపేట ఎస్సైలు గంటా అజయ్ కుమార్ సుబ్రహ్మణ్యంరాజు,తడ ఎస్సై కొండప్పనాయుడు మరియు పోలీస్ సిబ్బంది స్వయంగా ఆ బస్సులో ఈ 30 మందిని సురక్షితంగా తిరుపతి పోలీస్ గ్రౌండ్స్‌కు తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో రౌడీయిజం, గంజాయి రవాణా, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. అనంతరం పోలీసులు యువతకు హితవు పలుకుతూ.. క్షణికావేశంలో తప్పుడు మార్గాల్లోకి వెళ్లి మీ బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దు. మీ వెనుక మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలు ఉన్నాయి. మన సూళ్ళూరుపేట, తడ పరిసర ప్రాంతాలలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఉన్నాయి. చెడు సావాసాలు వీడి ఆయా పరిశ్రమల్లో గౌరవప్రదమైన ఉద్యోగాలు లేదా ఉపాధి అవకాశాలు పొంది, కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేట, తడ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

వరుస బైక్ చోరీల కేసుల్లో ఘరానా దొంగ అరెస్ట్

రూ.5 లక్షల విలువైన 5 మోటార్ సైకిళ్లు స్వాధీనం

సూళ్ళూరుపేట (మనసులో మాట)మే 23 తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట, తడ మరియు తిరుపతి టౌన్ ప్రాంతాల్లో వరుసగా మోటార్ సైకిళ్ల చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగను సూళ్ళూరుపేట పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనతో ఇటీవల ప్రాంతంలో పెరుగుతున్న బైక్ చోరీలపై పోలీసులు గట్టి దెబ్బ కొట్టినట్లైంది.

సూళ్ళూరుపేట సీఐ మురళీకృష్ణ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇటీవల సూళ్ళూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస బైక్ చోరీలు చోటుచేసుకోవడంతో పోలీసులు ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు.

ఈ క్రమంలో మే 23 ఉదయం 11:30 గంటల సమయంలో సూళ్ళూరుపేట ఎస్సై అజయ్ కుమార్‌కు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆయన సిబ్బందితో కలిసి మన్నారు పోలూరులోని మన్నారు లేఅవుట్స్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఒక యువకుడు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా నిలబడి ఉండగా, పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే స్పందించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

పోలీసుల విచారణలో నిందితుడు నెల్లూరు టౌన్‌లో గతంలో బైక్ చోరీ కేసులో జువెనైల్ హోంకు వెళ్లినట్లు తెలిసింది. అనంతరం బయటకు వచ్చిన తర్వాత కూడా తన నేరప్రవృత్తిని మార్చుకోకుండా తిరిగి చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అరెస్టైన నిందితు డు తంజావూరు గణేష్ కుమార్ (19), తండ్రి సుబ్రహ్మణ్యం, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ, నెల్లూరు సిటీకి చెందిన వాడిగా పోలీసులు తెలిపారు. నిందితుడు సూళ్ళూరుపేట లో రెండు, తడలో ఒకటి, తిరుపతి టౌన్‌లో రెండు వాహనాలను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి కేటీఎం బైక్, రెండు పల్సర్-220 బైక్‌లు, నెంబర్ ప్లేట్ లేని మరో పల్సర్-220 బైక్ మరియు హోండా యాక్టివా వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి పోలీసు లు క్రైమ్ నంబర్లు 106/2026, 111/2026, 102/2026 కింద బిఎన్ఎస్ సెక్షన్ 303(2) ప్రకారం కేసులు నమోదు చేశారు. మోటార్ సైకిల్ చోరీల కేసులను ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సూళ్ళూరుపేట ఎస్సై శ్రీ జి. అజయ్ కుమార్‌తో పాటు పీసీ-3001 కె. కుప్పారావు, హెచ్‌జీ-764 వి. కిరణ్‌బాబులను సూళ్ళూరుపేట సీఐ శ్రీ ఎం. మురళీకృష్ణ అభినందించారు. వీరికి రివార్డు రోల్ మంజూరు చేయాలని ఉన్నతాధికా రులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

సూళ్ళూరుపేట పురపాలక సంఘం పరిధిలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ఘనంగా ప్రారంభం

సూళ్ళూరుపేట (మనసులో మాట) మే 23

రాష్ట్రవ్యాప్త సుదీర్ఘ పారిశుద్ధ్య అవగాహన డ్రైవ్లో భాగంగా, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు... ఈరోజు మే 23, 2026 సూళ్ళూరుపేట పురపాలక సంఘం పరిధిలోని బజార్ నందు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. బజార్ నందు ఉన్నా అన్నీ రోడ్లను ఊడ్చారు. ఈ ఉమ్మడి పారిశుద్ధ్య మహాయజ్ఞంలో మన సూళ్ళూరుపేట మున్సిపల్ కమీషనర్, పట్టణ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు అందరూ పాల్గొని క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టి రెండో రోజు డ్రైవ్ను విజయవంతం చేశారు. మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య మాట్లాడుతూ మన సూళ్ళూరుపేట - మన బాధ్యత, పట్టణ ప్రజలందరూ చెత్తను రోడ్లపై మరియు డ్రైనేజీలలో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించి, మన సూళ్ళూరుపేట పట్టణం ను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని మరియు సూళ్ళూరుపేట షాప్ యజమానులు మరియు పుర ప్రజలు ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప అభివృద్ధి శూన్యం

- చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తిన బొత్స

విశాఖ సిటీ, మే 23,
చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టి రెండేళ్లవుతున్నా చెప్పుకోవడానికి ఏమీ లేక ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన చేస్తున్నారని ఇందుకు నిదర్శనం పూతలపట్టు సభలో ఆయన మాట్లాడిన మాటలేనని రాష్ట్ర శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. విశాఖలో తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో చంద్రబాబు తాము ప్రజలకు చేస్తున్న మంచి ఏంటో చెప్పుకోవాలి కానీ విపక్ష నేతలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబుకు వ్యవస్థల మేనేజ్ మెంట్, మ్యానిపులేషన్ ఎలా చేయాలో బాగా తెలుసన్నారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రి గా ఎన్నికలప్పుడు ఎన్నో హామీలిచ్చి , అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క దాన్నీ నిలబెట్టుకోకుండా ప్రజలకు మోసం చేయడం అందరూ చూశారన్నారు. వ్యవసాయం శుద్ధ దండగ అన్న వ్యక్తి , రుణమాఫీ చేస్తానని మహిళల్ని ఎలా మోసం చేశాడో కూడా అందరికీ తెలుసు అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిపోయిందని ఇప్పుడు మరో మోసం చేస్తున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసే ప్రయత్నం చేస్తానడం వేరు సూపర్ హిట్ అయిందనడం వేరు. రెండింటికీ చాలా తేడా ఉందని గుర్తు చేశారు.
మహిళలకు ఇస్తానన్న ఆడబిడ్డ నిధి మంట కలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. నిత్యావసరాల ధరలు మండుతున్నా ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోలేదన్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు ప్రజలు ఇబ్బంది పడకుండా జగన్ ఆదుకున్నారన్న విషయం గ్రామాల్లో వెళ్లి అడిగితే తెలుస్తుందన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు, పేదల వైద్యానికీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలకే ఆటంకాలు పెడుతున్నా రన్నారు. చంద్రబాబు మాటలు చూస్తే కోటలు దాటి పోతున్నాయని మండిపడ్డారు. డీజిల్, పెట్రోల్ ధరలు పై, ఇరాన్ యుద్ధం వల్ల దేశమంతా రేట్లు పెరిగాయి. కానీ రాష్ట్రంలో పెంచిన ధరల్ని మాత్రం తగ్గించలేరా అంటూ ప్రశ్నించారు. రైతు పండించిన పంటకు మాత్రం ధర లేదన్నారు. రైతు పరిస్థితి "అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి" అన్నట్టు ఉందన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఏం చేస్తున్నాయో అర్థం కావట్లేదు అని, గత ప్రభుత్వంలా మార్కెట్ అస్థితరపై ఎందుకు జోక్యం చేసుకోలేకపోతున్నారో చెప్పాలన్నారు. పుస్తకాలు రాస్తానంటూ బెదిరిస్తున్న విద్యాశాఖ మంత్రి లోకేష్, ఏ రకంగా ప్రజాస్వామ్యంలో అవకాశాలు వినియోగించుకుని, మాయ మాటలు చెప్పి, సామాన్య ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఎలా ఇబ్బంది పెడుతున్నారో అందులో రాయలన్నారు. ప్రజల కష్టాల మీద ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక చేయాలన్న ఆలోచన ఏమాత్రం లేదు. ఎంతసేపూ చట్టాలు చేతుల్లో తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిన్న మెగా డీఎస్సీ అన్నారు. ఓ ఉద్యోగి ఐఏఎస్ టాపర్ వచ్చాడని తెలిసి ఆన్ లైన్ లో పెట్టిన మెరిట్ లిస్ట్ తీసేశారు. ఇదేనా మీ పాలన? విద్యాశాఖ మంత్రి తన శాఖ వదిలి మిగతా శాఖల గురించి మాట్లాడుతున్నారన్నార వైజాగ్ గీతం భూముల్ని ఎలా దోచుకుంటున్నారో ప్రజలు చూశారని, ఆంధ్రా యూనివర్శిటీని తాకట్టు పెట్టేలా ప్రభుత్వ తీరు ఉందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. పేదలు, మధ్య తరగతికి ఇది చేశాం అని పేటెంట్ గా చెప్పుకునే కార్యక్రమం ఒక్కటైనా ఉందా అని సూటిగా అడిగారు. రైతులకు కానీ, సామాన్యులకు కానీ, విద్యార్థులకు కానీ ఏమైనా చేస్తే చెప్పండి. లేదా నీతివంతమైన పాలన అందిస్తున్నామని చెప్పుకునే పరిస్థితి ఉందా చెప్పాలి. మండల స్థాయి కార్యాలయాలకు వెళ్తే ఎంత అవినీతి జరుగుతుందో తెలుస్తుంది. అధికారంలో ఉన్న నాయకులు, అధికారులు కలిసి కింది స్థాయిలో దోచుకుంటున్నారు. దానికి అడ్డుకట్ట వేసేందుకు

ప్రయత్నిస్తున్నారా అంటే అదీ లేదు. ఎంతసేపూ పబ్లిసిటీ పిచ్చి. రాష్ట్రంలో ధరలు కనీసం 15--20 శాతం పెరిగాయి. దానికి తగినట్లుగా రాబడి పెరిగిందా అంటే శూన్యం. ఇంకా ముగ్గుర్ని కంటే 30 వేలు, నలుగురిని కంటే 40 వేలు ఇస్తామంటూ పిచ్చిమాటలు చెప్తున్నారు. ఉన్న వాళ్లకు ఉద్యోగానికి దిక్కులేదు కానీ ముగ్గుర్ని, నలుగురిని కనాలట. అందరూ మీలా ధనవంతుల్లా ఉంటారా, లేక రెండెకరాలు నుంచి ఆస్తులు పెంచుకునే మంత్రాలు చంద్రబాబు చెప్పాలన్నారు. పేదల ఆకలిని ఎంతకాలం ఇలా దాచిపెట్టగలరో చూద్దాం అని, రెండేళ్లయినా ఉద్యోగులకు పీఆర్సీ వేసే దిక్కులేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉండాలంటే కడుపు తరుక్కుపోతుందన్నారు.

అమరావతిలో చదరపు అడుగుకు రూ.20 వేలకు పైగా ఖర్చు చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న అవినీతి చూడలేక జగన్‌గారు మావిగన్ ప్రతిపాదించారు. దానికి మీకెందుకు బాధ ? ఈ అవినీతి, దోపిడీ చూసి రేపు ఆ ప్రాంతంలోని మచిలీపట్నం, గన్నవరం ప్రజలే మీపై తిరపడతారన్నారు.
ఎటు చూసినా కుంభకోణాలు, పక్షపాతమే. ఎక్కడా పారదర్శకత లేదన్నారు. విద్యార్థుల కోసం డీఎస్సీ పెడితే లీకేజ్ జరిగి మెరిట్ లేకుండా స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అమ్ముకు న్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. ఎక్కడా లీకేజీలు లేకుండా పాలన జరగాలనేది మా ఉద్దేశమని, ఆ దిశగా నిరంతరం ప్రయత్నిస్తు, ప్రశ్నిస్తూ ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఈ సందర్భంగా బొత్స హెచ్చరించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 23
ఫోటోలో కనిపిస్తున్న గుర్తు తెలియని మహిళ తిరుమల లోని వరాహస్వామి ఆల యం వెనుక భాగంలో ఉన్న ఓపెన్ ప్రదేశంలో అపస్మారక స్థితిలో కనిపించగా, వెంటనే అంబులెన్స్ ద్వారా తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది.అయితే, సదరు మహిళ స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె పేరు, చిరునామా మరియు ఇతర వివరాలు తెలియరాలేదు.
- గుర్తించేందుకు ఆనవాళ్లు:
- వయస్సు సుమారు 55 నుండి 65 సంవత్సరాల మధ్య ఉంటుంది.
- గుండు చేయించుకుని ఉన్నది.
- చామనచాయ వర్ణం.
- గుండ్రటి ముఖాకృతి.

ప్రస్తుతం సదరు మహిళ మృతదేహం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరచబడింది.
పై వివరాల ఆధారంగా ఎవరైనా మహిళను గుర్తించినట్లయితే, వెంటనే వారి బంధువులకు సమాచారం అందించగలరు లేదా క్రింది ఫోన్ నంబర్ల ద్వారా 1 టౌన్ పోలీస్ స్టేషన్, తిరుమల పోలీసులను సంప్రదించగలరు.
స్విమ్స్ : 9440796771
జస్విమ్స్ : 9440796772
1 టౌన్ పోలీస్ స్టేషన్, తిరుమల.

రాజ్యాంగ సమానత్వం -- ప్రజాస్వామ్య పురోగతి:--డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

కర్నూలు:-కర్నూలు జిల్లాలోని, సునయన ఆడిటోరియంలో శ్రీ రాజీవ్ రంజన్ మిషన్ మిశ్రా బీసీ కమిషన్ వారు గ్రామీణ ,పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లపై అధ్యయన మరియు వినతులు స్వీకరించడం జరిగింది. 138 బీసీ కులాల సంక్షేమం , అభివృద్ధి రిజర్వేషన్లపై జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మెమోరాండం కమీషన్ ప్రతినిధి రాజీవ్ రంజాన్ మిశ్రాకు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు మాట్లాడుతూ దేశ జనాభాలో బిసి , ఓబీసీ వర్గాలు సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ మాకు సంబంధించిన 138 బీసీ కులాల ఖచ్చితమైన గణాంకాలు లేవు . విద్య , ఉపాధి , రాజకీయ , సామాజిక సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి వంటి రకరకాల రంగాలలో మాకు ఇవ్వాల్సిన న్యాయపరమైన వాటా నిర్ణయించటానికి గణాంకాలు తప్పక అవసరం . కుల గణన ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్థితిగతులు , అవసరాలు , సమస్యలు స్పష్టంగా తెలుస్తాయి. దీని ద్వారా ప్రభుత్వ విధానాలు, పథకాలు , ప్రాజెక్టులు మొదలగునవి రూపొందించవచ్చు అన్నారు.

ఇది రాజ్యాంగ సమానత్వానికి అవసరమైన తొలి మెట్టు. భారత రాజ్యాంగం 15(4) 16(4), 340 ద్వారా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించుటకు ప్రభుత్వం అధికారం కల్పించిందన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల డిమాండ్లు విదేశాలలో బీసీ విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలనీ, 138 బీసీ కులాల సమగ్ర కుల గణన చేయాలి
కుల వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ అధునాతన పనిముట్లు మంజూరు చేయాలనీ, సుస్థిర ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ల ద్వారా అన్ని రకాల పథకాలు ప్రభుత్వం చేపట్టాలనీ, ద్వారా బీసీ మహిళలకు కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గ్రామాలలో పట్టణాలలో 75% సబ్సిడీతో ఆర్థిక సాయం చేయాలనీ, రాష్ట్రంలో బీసీల సంక్షేమం ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడ్డెరలు పూర్తిగా ఆర్థికంగా , సామాజికంగా రాజకీయంగా ఏమాత్రం ప్రాధాన్యత రాజకీయ పార్టీలు, ప్రభుత్వం ఇవ్వటం లేదని కావున కమిషన్ అది గుర్తించి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని , కార్పొరేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ కల్పిస్తూ 75 శాతాన్ని సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తే ఆర్థిక స్వావలంబన కలిగే అవకాశం ఉంటుందని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీల కమిషన్ కమిటీ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మిద్దె శ్రీనివాసులు , బిఎస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా ప్రతిభా పురస్కారాలు, సన్మాన కార్యక్రమం

ఆత్మకూరు, (మే-23):-ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) ఆత్మకూరు డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎం ఆర్ టి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి (ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మైనారిటీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు మరియు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.5,000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.4,000, తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.3,000 మరియు మిగిలిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. మొత్తం 10 మంది విద్యార్థులను సత్కరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన సింగపూర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ టూర్‌లో పాల్గొని వచ్చిన, బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, బనకచర్ల జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ (గ్రేడ్-××) శ్రీ మక్బూల్ భాషా గారిని అసోసియేషన్ తరఫున శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.
అదేవిధంగా పదోన్నతులు పొందిన శ్రీ ఎం. ఎస్.కే. షఫీవుల్లా (అసిస్టెంట్ లైన్‌మ్యాన్ నుండి లైన్‌మ్యాన్), శ్రీ ఎల్లెల అన్వర్ (వీఆర్వో గ్రేడ్-2 నుండి వీఆర్వో గ్రేడ్-1)లను అభినందించి సత్కరించారు. జిల్లా రిజిస్ట్రార్‌గా సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన, ప్రస్తుతం అనంతపురంలో నివసిస్తున్న రచయిత సి.కుమారస్వామి రెడ్డి రచించిన ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాన్నీ బహుమతి గా ఇచ్చారు. ఆల్ మేవా తరఫున నగదు, మొమెంటోలు చేతికి అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ కరీం, జిల్లా మైనారిటీ నాయకులు సి.కరీముల్లా, ఆత్మకూరు టీడీపీ

పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్‌శ్రీ లు హాజరై ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాజిద్ భాష, డివిజన్ గౌరవాధ్యక్షులు సయ్యద్ ఉమర్, అధ్యక్షులు అబ్దుల్ ఆలం, నూర్, ప్రధాన కార్యదర్శి మణియార్ మున్వర్ భాష,, మీద ఫైనాన్స్ సెక్రటరీ షేక్.మొహమ్మద్ గౌస్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాయదుర్గం పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసిన మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి.

రాయదుర్గం రాయదుర్గం పట్టణంలో.. రాష్ట్రవ్యాప్త సుదీర్ఘ పారిశుద్ధ్య అవగాహన డ్రైవ్‌లో భాగంగా... మున్సిపల్ పరిపాలన మరియు పట్టణా భివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, మన రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో ప్రారంభమైన "ఆపరేషన్ క్లీన్‌స్వీప్" కార్యక్రమంలో భాగముగా ఈరోజు 18 వార్డు సెక్రటరేట్ పరిధిలో ఆపరేషన్ క్లీన్ స్వీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన రాయదుర్గం మున్సిపల్ కమీషనర్ వి.దివాకర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర మరియు వార్డ్ శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు, వార్డ్ ఇంచార్జ్ లు స్వయం సహాయక సంఘాల సభ్యులు స్థానిక ప్రజలు అందరూ కలిసి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగినది. ఈరోజు డ్రైవ్‌లో భాగంగా చేపట్టిన ముఖ్య పనులు:

పట్టణం లోని పార్వతి నగర్ వద్ద మూడు మెయిన్ రోడ్ లను క్లీనింగ్ చేయించడం జరిగినది.

ముఖ్యముగా కొలిమి వీధి రామస్వామి వీధి యందు వర్షాల కారణంగా పేరుకుపోయిన బురద తొలగించి రోడ్ ను శుభ్రపరచడం జరిగినది .

పట్టణం లోని ప్రధాన రహదారులైన అనంతపురం రోడ్ కణేకల్ రోడ్ నందు వర్షాల కారణంగా రోడ్లపై పేరుకుపోయిన మట్టిని అంత శుభ్రం చేయడం జరిగినది. అలానే పట్టణంలోని 32 వార్డులయందు సిబ్బంది అందరూ కలిసి టీమ్ లుగా ఏర్పడి కాలనీలయందు శుభ్రపరచడం జరిగినది.

మన రాయదుర్గం మన బాధ్యత! బహిరంగ ప్రదేశాలను, బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత. ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం, చెత్త వేయడం లాంటివి మాని... మన రాయదుర్గాన్ని స్వచ్ఛంగా, అందంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరుతున్నాము

మరియు రాయదుర్గం మున్సిపాలిటీ నీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటలో ప్రజలందరూ సహకరించాలని కోరుచున్నాము అని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలియజేశారు.

రాయదుర్గం పురపాలక సంఘంలో వార్డు విభజన ఆశాస్త్రీయంగా ఉన్న పరిస్థితుల్లో వాటిని సరిచేయండి. ఆప్ వెంకటరమణ బాబు

రాయదుర్గం పట్టణం.. గౌరవనీయులైన ఓటర్ల నమోదు అధికారి 148 రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం వారికి. గజిబిజిగా వార్డుల విభజన ఓటు ఏ వార్డులో ఉందో తెలియక తికమక నోటీసు బోర్డులోకనపడని మ్యాప్. రాయదుర్గం పురపాలక సంఘంలో వార్డు విభజన ఆశాస్త్రీయంగా ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డుల సంఖ్య 32 నుండి 40 గా పెంచుతూ విభజన చేసి ఒక్కో వార్డులో 1340 ఉండేలా రూపొందించారు కాగా వార్డుల విభజన గజిబిజిగా ఉండడంతో ఏ వార్డు ఎక్కడ నుండి ఎక్కడికో తన ఓటు ఏ వార్డులకు వెళ్లిందో తెలియక ఓటర్లు తికమక పడుతున్నారు వార్డుల హద్దులు తెలిసేలా డ్రాఫ్ట్ నోటీసు బోర్డులో ఉంచకుండా కేవలం హద్దులు రాసి నోటీసు ల్లో ఉంచారు దీంతో నోటీసు బోర్డు లు ఉన్న సమాచారం అర్థం కావడం లేదు వార్డుల హద్దులు తెలియజేసేలా పత్రికల్లో ప్రచురించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా అసంపూర్తి సమాచారంతో విభజన డ్రాఫ్ట్ బోర్డులో ఉంచారు వార్డుల సమాచారం కేవలం నోటీసు బోర్డులో మాత్రమే ఉంచి పూర్తి వివరాలు లేకుండా విభజన పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 24 లోపు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఓ ప్రకటన మాత్రం ఇవ్వడం జరిగింది క్రితం ఓ పోలింగ్ బూతు ల్లో ఉన్న ఓటు దూరంగా ఉన్న మరో బూతు ల్లో చేర్చడం పలు ఓటర్లు అభ్యంతరం గతంలో చేశారని పట్టణంలో ప్రధానంగా లక్ష్మీ బజార్ పెట్రోల్ బంకు ,వినాయక సర్కిల్ , ఎన్టీఆర్ సర్కిల్ ,శాంతి నగర్ ,విశ్రాంతి భవనం దగ్గర వార్డుల హద్దులు తెలియ చేసేలా నోటీస్ బోర్డులు బ్యానర్లు ఏర్పాటు చేయాలి , పట్టణంలో పదో వార్డు చౌడమ్మ గుడి ముందు ఉండే ఓట్లు ఒక లైను 11వ వార్డులోకి వెళ్ళాయని అవి 224 చేర్పించాలి ఇప్పుడైనా మరోసారి రాజకీయ పార్టీలతో

సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సూచనలు తీసుకుని పట్టణంలోని వార్డుల విభజన జరిగేటట్లు చూడాలని విజ్ఞప్తి.

బి. వెంకట రమణ (బాబు)

ఆప్ జిల్లా కన్వీనర్ తెలియజేశారు.

అఖిల భారత యువజన సమాఖ్య అనంతపురం జిల్లా సమితి.

అనంతపురం..నిరుద్యోగతను రోజురోజుకీ పెంచిపోషిస్తున్న ఎన్డీయే కూటమి -- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్ విమర్శ.

యువతకు రాజకీయ చైతన్యం అవసరం: జూన్ 1 నుంచి 5 వరకు పల్నాడు జిల్లా కోటప్పకొండలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక, రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి.

అనంతపురం:అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కావలి కోట్రేష్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో "బాబు ష్యూరిటీ -- జాబు గ్యారంటీ" పేరుతో ప్రతి ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.

రాష్ట్రంలో డీఎస్సీ, గ్రూప్స్, పోలీస్, రెవెన్యూ, హెల్త్, విద్యుత్ తదితర శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ నియామక ప్రక్రియ నత్తనడకన సాగుతోందని, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత ఆతృతగా ఎదురుచూస్తోందన్నారు. మరోవైపు ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తూ, స్థానిక యువతకు మాత్రం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల ద్వారా యువతను చౌక కార్మికులుగా మార్చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో యువత పరిస్థితి మరింత దయనీయంగా మారి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యువత ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే విస్మరించడం తగదని, వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.

అదేవిధంగా పల్నాడు జిల్లా కోటప్పకొండలో జూన్ 1 నుంచి 5 వరకు నిర్వహించనున్న విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక, రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని

పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి యువత పెద్ద ఎత్తున హాజరై ఈ శిక్షణా శిబిరాలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయిస్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కావలి కోట్రేష్, ఉపాధ్యక్షుడు ధనుంజయ్, అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు రియాజ్.ఆనంద్ బాబు, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు హుస్సేన్ బాషా, రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి నాగయ్య, అనంతపురం నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి బండారు తేజ, రాంబాబు బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి బండారు లోకేష్, షేక్ షామిఉల్లా, యువతేజ నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. లక్ష్మణరావు డిమాండ్

తాడేపల్లిగూడెం మే 23 ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. లక్ష్మణరావు డిమాండ్ చేశారు.

ఆయన శనివారం ప్రకటనలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, "ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం సరికాదు. చట్ట ప్రకారం జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి, వాటిని పూర్తిగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికే ఖర్చు చేయాలి" అని అన్నారు.

"సబ్ ప్లాన్ నిధులతో ప్రతి ఎస్సీ, ఎస్టీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి. గత ప్రభుత్వ హయాంలో సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయి. కూటమి ప్రభుత్వమైనా చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేసి దళిత, గిరిజనులకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయలేదని ఆయన అన్నారు. ఈ చట్టం అమలు కోసం మరింతగా ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

వై.సి.పి.పాలనలో మోసపోయాం

-అప్పారావుపేటలో బాధితుల ఆవేదన.

-న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం 23 మే ..... ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమాకుర్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.వైసిపి హయాంలో మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట గ్రామానికి చెందిన సుమారు 40 మంది లబ్ధిదారులు శనివారం స్థానిక జనసేన కార్యాలయంలోఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు.గత వైసిపి హయాంలో ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేశారని, కానీ అవి ఎక్కడ ఉన్నాయో తెలియటంలేదని వాపోయారు.ఈ విషయంలో తమను వైసిపి నేతలు మోసం చేశారని బాధితులు ఆరోపించారు. ఈ విషయాన్ని అప్పారావుపేట జనసేన నాయకుల సహకారంతో శనివారం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లామని, తమకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.?

మంత్రి సవిత ను కలిసిన రాయదుర్గం నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు.

రాయదుర్గం ఈరోజు పెనుకొండలో ఆంధ్రప్రదేశ్ మంత్రి మరియు పెనుకొండ శాసనసభ్యులు అయినటువంటి మంత్రి ఎస్. సవితమ్మ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ అధ్యక్షులు ఎస్ కే మల్లికార్జున, రాయదుర్గం తాలూక కురుబ అధ్యక్షులు కోటి బసవ ,రాయదుర్గం తాలూకు కురుబ ఉపాధ్యక్షులు కురుబ మరిస్వామి,బొమ్మనహాల్ మండలం కురుబ అధ్యక్షులు కేకే తిప్పేస్వామి మరియు టీడీపీ బొమ్మనాహాల్ మండలం అధ్యక్షులు కే మల్లెన్న,మాజీ సర్పంచ్ బెల్లి హనుమంతరెడ్డి,కే.శివారెడ్డి, లేపాక్షి తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలియజేసిన కురుబ సంఘం నాయకులు.

పార్టీలకు అతీతంగా సి ఎం సహాయ నిధి

.. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు (మనసులో మాట) మే 23: పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి అందిస్తున్నామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 6 కోట్ల రూపాయలు అందజేశామని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు.గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ తన నివాసం నుండి సైకిల్ తొక్కుతూ కార్యాలయానికి చేరుకున్నారు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కోట్ల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా అందించామని ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు నన్ను ఓడించాలని గుర్తు చేశారు వైసీపీ ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి సహాయం అందలేదని ప్రజలు మరల పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని టిడిపిని గెలిపించారని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి అందిస్తున్నామని ఇంకా ఎవరికైనా అవసరమైతే పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి ,శ్రీనివాసులు,
వెంకటేశ్వరరాజు, హరికుమార్, రాజశేఖర్ ,పెంచలయ్య ,వైయస్సార్, చంద్రమౌళి ,సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి.చంద్రశేఖర్ రెడ్డి

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23 నాయుడుపేట మండలం నూతన తహసిల్దార్ గా జి.చంద్రశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో ఈ సెక్షన్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న జి.చంద్రశేఖర్ రెడ్డి నాయుడుపేట తహసిల్దార్ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టేటి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు వీఆర్వోలు నూతన తహసిల్దార్ ను ఘన సన్మానించారు.ఈ సందర్భంగా వారు తహసిల్దార్ కు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

బలోపేతం కావడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సముద్రంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు అవసరమైన వసతులు, ఆధునిక పరికరాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలుమెరుగుపడతాయని తెలిపారు.ఓలాగే ఈనెల 19వ తేదీన "మత్స్యకారుల సేవలో" కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఒక్క పిలుపుతో స్పందించి కావలి నియోజకవర్గంలో ఉన్న వేలాది మంది మత్స్యకార కుటుంబాలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారని తెలిపారు. మత్స్యకారుల ఐక్యత, ప్రభుత్వంపై వారు ఉంచిన విశ్వాసం చూసి ఎంతో ఆనందం కలిగిందని అన్నారు."మే 19వ తేదీ నా జీవితంలోమత్స్యకారుల జీవితాల్లో ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా నిలిచిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సబ్సిడీపై బోటులు, వలలు,ఇంజిన్లు వంటి పరికరాలను అందిస్తున్నారు. ప్రతి మత్స్యకార కుటుంబం స్థానికంగానే అభివృద్ధి చెందాలి.యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా తమ గ్రామాల్లోనే ఆదాయం పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు..సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు ఎంతో కష్టపడే వర్గమని, వారి శ్రమ వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందుతోందని పేర్కొన్నారు. వర్షం, గాలి, అలలను ఎదుర్కొంటూ కుటుంబాల భవిష్యత్తు కోసం సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల జీవితం నిజంగా సాహసోపేతమని కొనియాడారు.మత్స్యకార యువత ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని మరింత అభివృద్ధి చెందాలని, సముద్ర వేటలో కొత్త పద్ధతులు అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కావలి నియోజకవర్గంలో ఉన్న తీర గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.మత్స్యకారుల కుటుంబాల సంక్షేమం కోసం విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కూడా ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామని, ఎమ్మెల్యేగా తాను ఎల్లప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు (జీశీఅత్ ణఅతీవష్శీతీ శీట ఖీఅంష్ట్రవతీఅవం) మత్స్యకార అధికారి డాక్టర్ కే.శాంతి,నెల్లూరు మత్స్య అభివృద్ధి అధికారి (ఖీణూ) కె. సంజయ్ స్టీఫెన్, కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మాజీ సోమశిల చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి నాయకులు బాల గురుస్వామి, తిరువీధి ప్రసాద్,హజరత్, కిరణ్, రమణ,అధికారులు,పార్టీ నాయకులు ,లబ్ధిదారులు, మత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలోని సుమారు 450 మంది రౌడీ షీటర్లు, గంజా మరియు పోక్సో కేసులో ముద్దాయిలకు మెగా కౌన్సెలింగ్

విక్రేతలు మరియు వినియోగదారులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, ముఖ్యంగా మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన పోక్సో నిందితులు ఉన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 257 చీణూూ షీట్లు, 184 ్రూజూూ షీట్లు ఓపెన్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. అలాగే 13 మంది రౌడీ షీటర్ల పైన్రూణ యాక్ట్ , గంజాయి మరియు డ్రగ్స్ సరఫరా చేస్తున్న 17 మందిపై ్రూంచీణూూ ూష్ నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తీవ్ర స్వరంతో మాట్లాడుతూ, "తిరుపతి వంటి పవిత్ర ప్రాంతంలో రౌడీయిజం, గంజాయి, మహిళలపై నేరాలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.

ఒకసారి రౌడీ షీట్ ఓపెన్ అయితే ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుంది. మళ్లీ నేరాలకు పాల్పడితే్రూణ ూష్, జుఙ్వతీఅఎవత్ వంటి కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

అలాగే "మార్పు చెందితే పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుంది. కానీ ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించేందుకు వెనుకాడం" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గంజాయి వినియోగాన్ని గుర్తించే ఆధునిక యూరిన్ టెస్ట్ విధానంపై అవగాహన కల్పించారు. ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కేవలం ఐదు నిమిషాల్లో యూరిన్ టెస్ట్ ద్వారా గంజాయి వినియోగాన్ని గుర్తించవచ్చని, గత 30 రోజుల వరకు వినియోగ చరిత్ర బయటపడుతుందని చెప్పారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి సరఫరా గొలుసును గుర్తించి మూలాలను పూర్తిగా అణచివేస్తామని హెచ్చరించారు.తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, మహిళలు మరియు చిన్నారుల రక్షణ, నేర నియంత్రణ విషయంలో అత్యంత కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,
ఐపీఎస్.,గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ వెంకట్రావు గారు (పరిపాలన), అదనపు ఎస్పీ శ్రీ రవిమనోహర చారి గారు (శాంతి భద్రతలు),అదనపు ఎస్పీ శ్రీ శ్రీనివాస్ గారు (క్రైమ్స్),అదనపు ఎస్పీ శ్రీ శ్రీనివాస్ రావు గారు(సాయుధ దళం),డియస్పీ లు ,శ్రీ భక్త వత్సలం గారు ,శ్రీమతి గీతా కూమారి(ఎస్బి), శ్రీమతి శ్రీ లత గారు(మహిళా పోలీస్ స్టేషన్) సిఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ బాబుని కలిసిన రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్

రాయచోటి మనసులో మాట మే 23
తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును శనివారం రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.కడప జిల్లాలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన నారా లోకేష్ బాబు కడప విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా శనివారం రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమన్వయ సమావేశం సందర్భంగా అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు.

పార్టీలకు అతీతంగా సి ఎం సహాయ నిధి. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు (మనసులో మాట) మే 23: పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి అందిస్తున్నామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 6 కోట్ల రూపాయలు అందజేశామని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు.గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ తన నివాసం నుండి సైకిల్ తొక్కుతూ కార్యాలయానికి చేరుకున్నారు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కోట్ల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా అందించామని ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు నన్ను ఓడించాలని గుర్తు చేశారు వైసీపీ ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి సహాయం అందలేదని ప్రజలు మరల పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని టిడిపిని గెలిపించారని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి అందిస్తున్నామని ఇంకా ఎవరికైనా అవసరమైతే పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి ,శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, హరికుమార్, రాజశేఖర్ ,పెంచలయ్య ,వైయస్సార్, చంద్రమౌళి ,సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

కడివేడు ప్రాంత ప్రభుత్వ భూముల వ్యవహారం పై విచారణ చేపట్టాలి... జనసేన

గూడూరు (మనసులో మాట) మే 23: గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం కడివేడు ప్రాంత ప్రభుత్వ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకుని భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గూడూరు జనసేన పార్టీ నాయకులు గౌరవ ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించారు. శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్,జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు, గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి కె.మోహన్ కలిసి స్థానిక కూటమి ఎమ్మెల్యే కి విన్నవించారు. ప్రత్యేకంగా గూడూరు నియోజకవర్గం లోని చిలుకూరు మండలం కడివేడు ప్రాంతంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములు, ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలు అక్రమ ఆక్రమణలకు గురయ్యాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, అప్పటి రెవెన్యూ అధికారుల పాత్రపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ముఖ్యంగా అప్పటి ఎంఆర్ఓ (వీ=నా) వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ రికార్డులు, తప్పుడు పాస్‌బుక్లు, అనధికార మార్పులు జరిగి ఉంటే వాటిని రద్దు చేసి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని ఎమ్మెల్యే ని కోరారు. అలాగే భూముల పూర్తి సర్వే నిర్వహించి, అసలు హద్దులను గుర్తించి ప్రజలకు పారదర్శకంగా వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులు అవకతవకలు, ప్రభుత్వ భూములు, ఆలయ ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయి కిరణ్, నవీన్ కుమార్, లతీఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి కి 5 కేజీల వెండి కావచాలు బహుకరణ

గూడూరు (మనసులో మాట) మే 23: చిల్లకూరు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి 5 కేజీల వెండి కవచాలను ఆమారి శ్రీధర్, సుప్రియ దంపతులు అందజేశారు. వారి కుమారుడు ఆమారి భావేష్ జన్మదినం సందర్భంగా అమ్మవారికి వెండి కవచాలను బహుకరిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి కవచాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆమారి శ్రీనివాసులు, సుదమ్మ. చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, మరియు దేవస్థాన కమిటీ సభ్యులు పిల్లెళ్ళ సురేష్ యాదవ్, కాటూరి నవీన్ చంద్ర యాదవ్, వెంకటేష్ యాదవ్, పిల్లెళ్ళ గోవర్ధన్ యాదవ్, గోపి యాదవ్, కోకోలు రాజశేఖర్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గుర్రం శ్రీనివాస్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు

నాయుడుపేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి.చంద్రశేఖర్ రెడ్డి

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 23 నాయుడుపేట మండలం నూతన తహసిల్దార్ గా జి.చంద్రశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో ఈ సెక్షన్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న జి.చంద్రశేఖర్ రెడ్డి నాయుడుపేట తహసిల్దార్ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టేటి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు వీఆర్వోలు నూతన తహసిల్దార్ ను ఘన సన్మానించారు.ఈ సందర్భంగా వారు తహసిల్దార్ కు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్" ఘనంగా ప్రారంభం

సూళ్లూరుపేట (మనసులో మాట) మే 23 రాష్ట్రవ్యాప్త సుదీర్ఘ పారిశుద్ధ్య అవగాహన డ్రైవ్లో భాగంగా, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు... ఈరోజు మే 23, 2026 సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని బజార్ నందు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. బజార్ నందు ఉన్నా అన్నీ రోడ్లను ఊడ్చారు.ఈ ఉమ్మడి పారిశుద్ధ్య మహాయజ్ఞంలో మన సూళ్లూరుపేట మున్సిపల్ కమీషనర్, పట్టణ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు అందరూ పాల్గొని క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టి రెండో రోజు డ్రైవ్ను విజయవంతం చేశారు. మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య మాట్లాడుతూ మన సూళ్లూరుపేట – మన బాధ్యత, ఆరోగ్యంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని మరియు సూళ్లూరుపేట షాప్ యజమానులు మరియు పుర ప్రజలు ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.